

సోమశిలలో 17.091 టీఎంసీల నిల్వ



అనంతసాగరం, ఫిబ్రవరి 28 : సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా బుధవారం నాటికి జలాశయంలో 17.091 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధి కారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,500, ఉత్తరకాలువకు 600, దక్షిణ కాలువకు 550 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



అంతా అంకెల

గారడి!

కౌన్సిల్ సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

- వాస్తవాలకు విరుద్ధంగా కార్పొరేషన్ 'పద్దు'
- గతేడాది ఖర్చులపై కార్పొరేటర్ల విస్మయం
- చిన్న సమస్యనూ పరిష్కరించలేనప్పుడు వందల కోట్ల బడ్జెట్ ఎందుకు?
- రెండున్నరేళ్లయినా మాకు శిక్షణ ఏది!
- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- రూ.437.01 కోట్లతో బడ్జెట్‌కు ఆమోదం

నెల్లూరు (సిటీ), ఫిబ్రవరి 28 : భారీ ఆర్థిక వ్యయంతో పద్దును రూపొందించిన కార్పొరేషన్ అధికారులు నగరా భివృద్ధిని కాగితాల్లో చూపుతూ బుధ వారం కౌన్సిల్ హాల్లో మేయర్ స్రవంతి అధ్యక్షతన ప్రవేశ పెట్టిన 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆద్యంతం అంకెల గారడీ అంటూ అధికార వైసీపీ కార్పొరేటర్లే ఆక్షేపించారు. వాస్తవాలకు భిన్నంగా పద్దులను లెక్కించారన్న సభ్యులు పద్దులో పొందుపరిచిన నిధులు కార్పొరేషన్‌లో ఎక్కడున్నాయో చూపాలని ప్రశ్నించారు. ఇంతింత నిధులు ఖాతాల్లో ఉన్నట్లైతే చేసిన పనులకు బిల్లులు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. గతేడాది బడ్జెట్ కేటాయింపుల్లో చూపిన ఖర్చులను పరిశీలించిన కార్పొరేటర్లు విస్మయానికి గురయ్యారు. బడ్జెట్ అంచనాలు, ఖర్చులు వాస్తవిరుద్ధంగా ఉన్నాయంటూ ముక్త కంఠంతో వ్యతిరేకించారు. చివరిగా రూ.437.01 కోట్ల బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేశారు.

● ఆ రూ.90 కోట్లు ఎక్కడివి!?

2023-24 ఆర్థిక సంవత్సరంలో జమ, ఖర్చులు పోను రూ.8.95 కోట్లు కార్పొరేషన్ ఖజానాలో మిగిలిన సొమ్ముగా అంచనా వేసి చూపిన అధికారులు అదే ఏడాది రూ. 99.21 కోట్లతో ప్రారంభ నిల్వ ఖజానాలో ఉన్నట్లు లెక్కకట్టడాన్ని సభ్యులు ఆక్షేపించారు. హఠాత్తుగా రూ.90 కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. వివిధ ఖాతాల్లో ఉన్నట్లు అధికారులు సమాధానం ఇవ్వగా ఇన్ని నిధులు ఖాతాల్లో ఉంటే చేసిన పనులకు బిల్లులు ఎందుకు మంజూరు చేయడం లేదని కార్పొరేటర్లు నిలదీశారు.

నిధులైతే ఉన్నాయి కానీ వాటిని మంజూరు చేసే అధికారం ప్రభుత్వం చేతిలో ఉందని చెప్పడంతో ఒక్కసారిగా సభ్యులు విస్మయానికి గురయ్యారు. 15వ ఆర్థిక సంఘం ఖాతాలో ఏకంగా రూ.60 కోట్లు ఉన్నా రూపాయి కూడా ఇవ్వలేని స్థితిని అధికారులు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. తాజా బడ్జెట్‌లో పద్దు కూర్పు అంకెల గారడిని తలపిస్తుందంటూ సాక్షాత్తు వైసీపీ కార్పొరేటర్లే వ్యాఖ్యానించడం సమావేశంలో ఆశ్చర్యాన్ని కలిగించగా, గతేడాది బడ్జెట్ ఖర్చులు విస్మయానికి గురి చేస్తున్నాయని వాపోయారు. తాము కార్పొరేటర్లగా గెలిచి రెండున్నరేళ్ల పూర్తియినా ఇప్పటి వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించలేదని, అందుకు రూ.10 లక్షలు కేటాయించి కూడా వాడకపోవడం అభ్యంతరకరమన్నారు.

● దోమల నివారణ ఖర్చు ఎంత?

నెల్లూరులో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ స్ప్రేయింగ్‌కు రూ.5 లక్షలు, ఫాగింగ్ మిషన్ల ఆయిల్‌కు రూ.4 లక్షలు ఖర్చు చేసినట్లు చూపడ పై కార్పొరేటర్లు మండిపడ్డారు. ఇదీ వాస్తవానికి విరుద్ధంగా ఉందన్నారు. ఏ కాలువలో ఆయిల్ బాల్స్ వేశారో చూపాలని ప్రశ్నించారు. ఉద్యోగుల జీతభత్యాలపైనా అభ్యంతరం వ్యక్తం చేసిన సభ్యులు పారిశుధ్య విభాగంలో ఎంతమంది కార్మికులు ఉన్నారో స్పష్టత లేదన్నారు. అనేక సమావేశాల్లో లెక్కలడిగితే ఒక్క అధికారి కూడా చెప్పడం లేదని మండిపడ్డారు. అంటువ్యాధుల నివారణకు రూ.10 లక్షలు కేటాయించినా రూపాయి కూడా ఖర్చు చేయలేదని, రోడ్ల పై పశువుల నియంత్రణకు రూ.26 లక్షలు, కుక్కల నియంత్రణకు రూ.35 లక్షలు ఖర్చు చేయడంపై వాస్తవ లెక్కలు తెలపాలని డిమాండ్ చేశారు. నిత్యం బజార్లు, రోడ్లపై పశువులు తిరుగుతుంటే ఎక్కడ నియంత్రించారంటూ ప్రశ్నించారు. నెల్లూరులో అమలులోలేని ట్రాఫిక్ సిగ్నల్స్‌కు నిధులు ఎందుకు కేటాయిస్తున్నారని నిలదీశారు. డివిజన్లలో చిన్న సమస్యను కూడా పరిష్కరించలేనప్పుడు వందల కోట్ల బడ్జెట్ ఎందుకంటూ సభ్యులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించి అనంతరం రూ.437.01 కోట్లకు ఆమోదముద్ర వేశారు.

● జగన్ నామస్మరణ

ఈ బడ్జెట్ సమావేశం ఓ దశలో అధికార పార్టీ కార్యకర్తల సమావేశాన్ని తలపించింది. కార్పొరేటర్లు విజయ భాస్కర్‌రెడ్డి, బొబ్బల శ్రీనివాస్‌యాదవ్‌లు మళ్లీ జగన్‌ను సీఎం చేసేందుకు మనమందరం కష్టపడి పని చేయాలని, సిటీ అభ్యర్థి ఖలీల్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో కౌన్సిల్‌కు వచ్చిన డిప్యూటీ మేయర్ ఖలీల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సాధికారత అంటే ఇదేనా!?





మాట్లాడుతున్న కార్పొరేటర్లు అశ్విని, కామాక్షి

- ఏం చెప్పినా పట్టించుకోవడం లేదు
- అధికారుల తీరుపై మహిళా కార్పొరేటర్ల అసహనం
- నగర సమస్యలపై సభ్యుల ఏకరువు

నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : 'మహిళా సాధికారత అంటే ఇదేనా..? మహిళా కార్పొరేటర్లను అధికారులు, ఉద్యోగులు పట్టించుకోవడం లేదు. మేము సమస్యలను చెప్పినా స్పందించడం లేదు.' అంటూ పలువురు మహిళా కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో మహిళా కార్పొరేటర్లు తమ సమస్యలను ప్రస్తావించారు. కార్పొరేటర్లు అశ్విని, కామాక్షిదేవిలు తమకు ఎదురైన ఇబ్బందులను సమావేశంలో చెప్పారు. తమ డివిజన్‌లో కరెంటు స్తంభం లేక కర్రపై కరెంటు తీగలు కట్టారని, ఇక్కడ స్తంభం ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని కామాక్షి దేవి చెప్పగా, తమ డివిజన్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని స్పందనలో తానే స్వయంగా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని అశ్విని చెప్పారు. 'కార్పొరేటర్లను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. మాకేం చేతకాదని, ఏ పనీ చేయలేరని ఎగతాళి చేస్తున్నారు' అంటూ ఓ కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేయగా, 'మమ్మల్ని పట్టించుకోవడం లేదు. కనీసం సమాచారం ఇవ్వడం లేదు. మమ్మల్ని ప్రజల్లో నవ్వులపాలు చేయవద్దు' అంటూ మరో కార్పొరేటర్ అసహనం వ్యక్తం చేశారు. నగరంలో దోమల సమస్య విపరీతంగా ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కానీ ఎక్కడా కూడా ఆయిల్ బాల్స్ వేయడం, కాలువల్లో పూడిక తీయడం, ఫాగింగ్ చేయడం జరగడం లేదని పలువురు కార్పొరేటర్లు ప్రస్తావిం చారు. 'గడప గడపకు మన ప్రభుత్వం కింద ఒక్కో సచివాల యానికి రూ.70 లక్షలు మంజూరు చేశారు. కానీ కొన్ని వర్కులు జరుగుతుండగా మరికొన్ని జరగడం లేదు. బిల్లులు రావన్న భయంతో కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు మొదలుపెట్టించేలా అధికారులు చొరవ తీసు కోవాలి. సచివాలయాల్లో వీఆర్వోలు దారుణంగా తయారయ్యారని, ప్రతి పనికీ ఒక రేటు కట్టి వసూలు చేస్తున్నారని కొంతమంది కార్పొరేటర్లు ప్రస్తావించారు. ఒకటన్నర నెల నుంచి నీళ్లో.. నీళ్లో.. అని మొత్తుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కార్పొరేటర్ సత్తార్ వ్యాఖ్యానించారు. ఇలా మరికొన్ని సమస్యలపై కూడా కార్పొరేటర్లు సమావేశంలో ప్రస్తావించారు. కాగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక్క అధికారి కూడా బడ్జెట్ సమావేశానికి హాజరుకాకపోవడంతో బాధ్యులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్‌ను మేయర్ స్రవంతి ఆదేశించారు.

పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- ఎన్నికల అధికారుల శిక్షణలో కలెక్టర్

నెల్లూరు (హరనాథ పు రం), ఫిబ్రవరి 28 : సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలింగ్ అధికారు ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. బుధవా రం నెల్లూరులోని కస్తూర్బా కళా క్షేత్రంతో ఎన్నికల నిర్వహణ, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎన్నికల ఖర్చులు... తదితరాలపై ఎన్ని కల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల నియమావళి అమలు చేయటం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయటం కీలక అంశాల న్నారు. ఈ శిక్షణ కార్య క్రమానికి



ఎన్నికల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

49 మంది అధికారులు హాజరు కాలేదని, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ విధుల్లో ఏ చిన్న తప్పు చేసినా అది మొత్తం ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపి రీపోలింగ్‌కు దారితీస్తుందని హెచ్చరించారు. ఈఎస్ఎంఎస్, సీ విజిల్ యాప్‌లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులందరూ తమ బృందాల్లోని అధికారులను ఎన్నికలకు సంసిద్ధం చేసే బాధ్యత తీసుకోవాల న్నారు. కాగా, ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీల్లో పట్టుబడిన నగదు, మద్యం, ఇతర ఎన్నికల సామగ్రిని సీజ్ చేయాలని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశించారు. సీజ్ చేసిన వాటిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేటప్పుడు టీంలోని సభ్యులందరూ సంతకాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వికాస్, ఏఎస్పీ సౌజన్య, డీఆర్వో లవన్న, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్, రైతు భరోసా నిధుల విడుదల

నెల్లూరు (వ్యవసాయం) : పీఎం కిసాన్, వైఎస్సార్ రైతు భరోసా పథకాల నిధులతోపాటు సున్నావడ్డీ పంట రుణాల నిధులను తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి జగన్ బుధవారం వర్చువల్‌గా విడుదల చేశారు. నెల్లూరు కలెక్టరేట్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కలెక్టర్ హరినారాయణన్, అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్‌బాబు మాట్లాడుతూ అన్నదాత కు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో 3వ విడతలో 2,20,749 మంది రైతులకు రూ.45.28 కోట్లు, రూ.లక్షలోపు పంట రుణాలు తీసుకుని తిరిగి సకాలంలో చెల్లించిన 17,631 మంది రైతులకు సున్నావడ్డీ నగదు రూ.3.88కోట్లు వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలతో రైతు భరోసా నిధులు జమ కాని రైతులు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి పీ సత్యవాణి, ఏడీఏలు నర్సోజి, శేషగిరి, రైతులు పాల్గొన్నారు.

మహీధర్‌తో బుర్రా భేటీ

- కందుకూరులో గంటపాటు చర్చలు

కందుకూరు, ఫిబ్రవరి 28: కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా నియమితులైన బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం రాత్రి ఎమ్మెల్యే మహీధరరెడ్డితో భేటీ అయ్యారు. మాచవరంలోని మహీధరరెడ్డి నివాసానికి వెళ్లిన బుర్రా సుమారు గంటపాటు ఆయనతో చర్చించారు. సీఎం జగన్ తనను కందుకూరు అభ్యర్థిగా నిర్ణయించినందున మహీధరరెడ్డి మద్దతు కోరేందుకే బుర్రా వెళ్లినప్పటికీ వారి మధ్య జరిగిన చర్చల సారాంశం తెలియలేదు. మహీధర రెడ్డి రాజకీయ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఆయన్ను బుర్రా కలవడం చర్చనీయాంశమైంది.

ఫ్యాన్‌కు మరో దెబ్బ!

- నగర డిప్యూటీ మేయర్ రూప్ వైసీపీకి రాజీనామా
- 2న తెలుగుదేశంలో చేరే అవకాశం?

నెల్లూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరంలో అధికార వైసీపీకి మరో దెబ్బ తగిలింది. నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ వైసీపీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో తన నిర్ణయాన్ని వ్యక్తం చేశారు. సిటింగ్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు బాబాయ్ అయిన రూప్‌కుమార్ రాజీనామా ఆ పార్టీకి దెబ్బ తగిలినట్టే అవుతుంది. అనిల్ పోటీ చేసిన మూడు ఎన్నికల్లో రూప్ క్రియాశీలక పాత్ర పోషించారు. అయితే మంత్రి అయిన తరువాత అనిల్‌కు రూప్‌కుమార్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇద్దరు నేతలు ప్రత్యక్ష విమర్శలు చేసుకోవడం, ఒకరి వర్గంపై మరొకరు దాడి



విలేకరులతో మాట్లాడుతున్న రూప్‌కుమార్ యాదవ్

చేయడం వరకు వెళ్లింది. పార్టీ కోసం, ప్రత్యేకించి అనిల్ కోసం తాను పడిన కష్టాన్ని రూప్‌కుమార్ పలుసార్లు వైసీపీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. అయితే, వారు సర్ది చెప్పారు తప్ప అనిల్ తీరును మార్చలేకపోయారు. దీంతో విసిగిపోయిన రూప్‌కుమార్ ప్రత్యామ్నాయ రాజకీయ మార్గాల కోసం వెతుకులాట ప్రారంభించారు. సరిగ్గా ఇదే సమయంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వైసీపీలో ఇమడలేక పార్టీకి రాజీనామా చేయడం, టీడీపీలో చేరడానికి సిద్ధపడటంతో రూప్‌కుమార్‌కు కొత్త మార్గం దొరికింది. వీపీఆర్ చేరిక సందర్భంగా 2వ తేదీన చంద్రబాబు నెల్లూరుకు వస్తున్నారు. అదే రోజు వీపీఆర్‌తో పాటు ఆయన అనుచరు డిగా రూప్ కుమార్ కూడా టీడీపీ లో చేరనున్నట్లు ప్రచారం జరుగు తోంది.

కండలేరు డ్యాం ముందు చేసిన పొర్లుకట్ట పనులు



చేసిన పనులకు బిల్లులేవి!?

- రూ.10వేల పనులూ చేయలేని దుస్థితి
- 'సోమశిల'పై వీడని నిర్లక్ష్యం

అనంతసాగరం, ఫిబ్రవరి 28 : జిల్లావ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలాది మంది గొంతు తడుతపుతున్న మహోత్తర జలనిధి సోమశిల ప్రాజెక్టు. అయితే, పాలకులు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో డ్యాం పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోంది. నిధులు కేటాయించడంలో నెలకొన్న నిర్లక్ష్యం ములంగా సమస్యలు పదిలంగా ఉన్నాయి. కనీసం రూ.10 వేల ఖర్చుతో చేయాల్సిన పనులకు సైతం బిల్లు చెల్లించకపోవడంతో చిన్నపాటి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. జలాశయం ముంగిట అప్రాన్ వద్ద చేసిన పనులకు సుమారు రూ.25 కోట్లు రావాల్సి ఉంది. అయితే, నిధులు మంజూరు కాకపోవడంతో ఏడాదిన్నరగా కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. ఇక రెండేళ్ల క్రితం డ్యాం వద్ద విద్యుత్ సరఫరా, దీపాల ఏర్పాటుతోపాటు తదితర పనులు రూ.11 లక్షలతో చేయగా ఇంతవరకు సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వలేదు. ఇదే తరహాలో పొర్లు కట్టల అభివృద్ధి, రివెట్‌మెంట్లపై చెట్ల తొలగింపు తదితర పనులకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికలు తగ్గరపడుతున్న క్రమంలో కాంట్రాక్టర్లు ఆందోళనకు గురువుతున్నారు.



దర్జీల సంబరం

టైలర్స్‌డే సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా దర్జీలు ప్రదర్శన నిర్వహించారు. అల్లూరులో జరిగిన ర్యాలీలో టైలర్లు ఉత్సాహంగా పాల్గొని చేనేత కార్మికులకు ఇస్తున్న గుర్తింపు కార్డులు, సహకార సంఘాల ద్వారా రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

- అల్లూరు

ఆ నగదు కట్టలు ఏమయ్యాయి!?

- ఇటీవల నెల్లూరు రూరల్లో పట్టివేత
- వాహనదారుడితో పోలీసుల కుమ్మక్కు?
- సీఐ, ఎస్ఐల ఆకస్మిక బదిలీకి ఇదే కారణమా!?

నెల్లూరురూరల్, ఫిబ్రవరి 28 : జిల్లా పోలీసు శాఖను విస్మయానికి గురి చేసే ఘటనలన్నీ నెల్లూరురూరల్లోనే జరుగుతున్నాయి. మొన్న రాష్ట్రాన్ని ఉలికిపాటుకు గురి చేసిన డ్రగ్స్ తయారీ కేసులో స్వాధీ నం




చేసుకున్న వాహనాలను మాయం చేశారన్న నిందను మూటకట్టుకున్న రూరల్ పోలీసులు తాజాగా వాహన తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ నగదు కట్టలు ఏమయ్యాయన్న ప్రశ్న వారిని వెంటాడుతోంది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు.. ఇటీవల నెల్లూరు శివార్లలోని కనుపర్తిపాడు వద్ద జాతీయ రహదారిపై ఎన్నికల వాహన తనిఖీల్లో భాగంగా ఓ కారులో నగదు కట్టలు లభ్యమైనట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కకుండా వాహనదారుడితో కుమ్మక్కై తనిఖీల్లోని అధికారులు వాటిల్లో కొన్ని కట్టలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం వెనుక ఓ హెడ్‌కానిస్టేబుల్ కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఇది కాస్త బయటకు పొక్కడంతో ఉన్నతాధికారులు దృష్టి సారించి అంతర్గత విచారణ చేసినట్లు తెలుస్తుండగా ఈ నేపథ్యంలోనే సీఐ, ఎస్సై ఆకస్మిక బదిలీలు జరిగినట్లు పోలీసు శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆచూకీ లేని విశ్వకర్మ

- అమలుకు నోచుకోని పథకం
- ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ
- శిక్షణ పేరుతో కాలయాపన
- రుణాల కోసం లబ్ధిదారుల ఎదురుచూపు

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 28 : చేతి వృత్తుల వారికి ఆర్థిక చేయూత అందించి, వారిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన (పథకం) జిల్లాలో సక్రమంగా అమలుకు నోచుకోలేదు. గత సెప్టెం బరు 17న విశ్వకర్మ జయంతి రోజున ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. ఇప్పటికి ఐదు నెలలు గడుస్తున్నా శిక్షణ పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఈ పథకం అమలుకు విశాఖ కేంద్రంగా నోడల్ అధికారి ఉన్నారు. ఆయన ఆరు జిల్లాల బాధ్యత చూడాల్సి ఉంది. ఈ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం పెద్దగా ప్రోత్సహించడం లేదని సమాచారం. ప్రోత్సహిస్తే తన ఓటు బ్యాంకుకు గండి పడుతుం దనే భావనలో ఉన్నట్లు తెలి సింది. కాగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఈ పథకాన్ని ప్రచారానికే పరిమితం చేశారు.



● 18 వృత్తుల్లో శిక్షణ

ఈ పథకం కింద 18 రకాల సంప్రదాయ వృత్తుల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉంది. కార్పెంటర్ (వడ్రంగి), పడవల తయారీ, పనిముట్ల తయారీ, బ్లాక్‌స్మిత్ (కమ్మరి), సుత్తులు, టూల్ కిట్ తయారీ, తాళాల తయారీ, గోల్డ్‌స్మిత్ (కంశాళి), కుండల తయారీ (కుమ్మరులు), శిల్పులు (రాళ్ల చెక్కేవారు), రాళ్ల కొట్టేవారు, చర్మకారులు (చర్మకా రులు, చెప్పులు కుట్టేవారు, ఫుట్ వేర్ కార్మికులు), మేస్త్రీలు (తాపీ పని వారు), బుట్టలు, చాపలు, చీపుర్ల తయారీ, పీచు అల్లేవారు, బొమ్మలు, ఆట వస్తువుల తయారీదారులు (సంప్రదాయక), క్షురకులు, పూలు అల్లేవారు, రజకులు, దర్జీలు, చేపల వలల తయారీ దారులు శిక్షణ పొందేందుకు అర్హులు. వీరికి ఐదు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ ఇస్తారు. శిక్షణ సమయంలో రోజుకు రూ.500 స్టైఫండ్ చెల్లిస్తారు. ఆ తరువాత రూ.15వేల విలువైన టూల్‌కిట్ ఇస్తారు. అనంతరం బ్యాంకు ద్వారా ఎలాంటి ష్యూరిటీ లేకుండా రూ. లక్ష రుణాన్ని అంద చేస్తా రు. ఈ రుణాన్ని 18 నెలల్లో చెల్లించాలి. అలా చేస్తే మళ్లీ రూ.2 లక్షల వరకు రుణం ఇస్తారు. దీన్ని 30 నెలల్లో చెల్లించాలి. ఇలా వృత్తి అభివృద్ధిని బట్టి రుణాలు ఇస్తారు. సకాలంలో చెల్లిస్తే మళ్లీ పెద్ద మొత్తంలో రుణాలు అందచేస్తారు.

● అర్హులు వీరే!

ఈ పథకం కింద రుణం పొందాలనుకునేవారు 18 ఏళ్లు నిండిన వారై ఉండాలి. ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవారుంటే అర్హులు కాదు. ముద్రా రుణాలు పొంది పూర్తిగా చెల్లించినవారు అర్హులుగా పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒక్కరికే లబ్ధి చేకూరుతుంది.

● 16వేల దరఖాస్తులు

జిల్లాలో ఈ పథకానికి 16 వేలమంది దరఖాస్తు చేసినట్లు సమా చారం. అయితే వీరందరికీ శిక్షణ ఇవ్వడంలో కాలయాపన జరుగు తోంది. సరైన శిక్షకులు దొరక్క పథకం నత్తనడకన సాగుతోంది. ఈ పథకం వల్ల ఎప్పటికి లబ్ధి చేకూరుతుందోనని దరఖాస్తుదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

రుణాలు మంజూరు చేయాలి



పీఎం విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే శిక్షణ ఇచ్చి, రుణాలు మంజూరు చేయాలి. ఈ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం కూడా విస్తృత ప్రచారం చేయాలి. నోడల్ అధికారి జిల్లాలో పర్యటించి రుణాలు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేయాలి.

- ముక్కు రాధాకృష్ణగౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి

గ్రామాలు బూడిదమయం

- యథేచ్ఛగా బల్కర్లు, టిప్పర్ల రాకపోకలు
- రవాణాపై నియంత్రణ కరువు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారేరి ?

ముత్తుకూరు, ఫిబ్రవరి 28: ముత్తుకూరు రహదారులపై మృత్యుశకటాలుగా తిరుగుతున్న బూడిద బల్కర్లు, టిప్పర్‌లపై నియంత్రణ కరువైంది. థర్మల్ కేంద్రాల నుంచి బూడిదను రవాణా చేసే బల్కర్లు, టిప్పర్లు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. అతివేగంతో ప్రయాణిస్తున్న ఈ భారీ వాహనాలవల్ల గ్రామాలు, పరిసర ప్రాంతాలు బూడిదమయంగా మారుతున్నాయి. ప్రతినిత్యం నేలటూరు థర్మల్ కేంద్రాల నుంచి వచ్చే ఈవాహనాలతో ఇటు ముత్తుకూరు-పంటపాలెం మార్గం, అటు బ్రహ్మదేవం మార్గం బూడిదమయమైంది. వాహనాలపై కనీసం పట్టలు కప్పకపోవడం, అతివేగంగా ప్రయాణిస్తుండడంతో గాలికి బూడిద రహదారిపై పడుతోంది. టిప్పర్ల కారణంగా ఇటీవల ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయినా స్పందించేవారు కరువయ్యారు. వీటిని నియంత్రించాల్సిన రవాణాశాఖ, పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో భారీ వాహనాల రాకపోకలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. నెల్లూరు నుంచి ముత్తుకూరు పంటపాలెం రహదారిలో పరిశ్రమలకు వెళ్లే వాహనాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీగా ఉంటుంది. అలాంటి సమయాల్లో బల్కర్లను అనుమతించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



బారులు తీరిన బూడిద టిప్పర్లు

ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్

ముత్తుకూరులో ట్రాఫిక్‌జామ్‌తో ప్రజలు సతమతమవుతున్నారు. బూడిద రవాణా వెనుక వైసీపీ నాయకులు ఉండడంతో పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బూడిద రవాణా కాంట్రాక్టర్లు టార్గెట్లు విధిస్తుండడంతో ఈ భారీ వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్నాయి. దీంతో పరిసర గ్రామాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్లు దాటాల్సివస్తోంది. సాధారణ వాహనాలను ఆపి ఓవర్ లోడ్ పేరుతో వేధించే రవాణా శాఖకు ఈ భారీ వాహనాల రాకపోకలు కనిపించకపోవడం హాస్యాస్పదమని ప్రజలు విమర్శిస్తున్నారు. చీటికిమాటికి వాహన చోదకులపై జరిమానాలు విధించే పోలీసులు సైతం బూడిద బల్కర్లు, టిప్పర్ల వైపు కన్నెత్తి చూడకపోవడానికి మాముళ్లే కారణమన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా నిర్ణీత వేళల్లో బూడిద బల్కర్లు, టిప్పర్లు రాకపోకలు సాగించేలా రవాణా శాఖ పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ భారీ వాహనాలను గ్రామాల నుంచి కాకుండా పోర్టు బైపాస్ రహదారులో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



ముత్తుకూరు మెయిన్ రోడ్డులో తిరుగుతున్న బల్కర్లు

ఏడాదిగా ఏమీ ఇవ్వలా!

- ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆవేదన
- గౌరవ వేతనం కోసం 420 మంది నిరీక్షణ

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 28 : పురుగు మందులు లేకుండా తక్కువ ఖర్చుతో పంటలు సాగు చేయడమే ప్రకృతి వ్యవసాయం. కొన్నేళ్లుగా బాగా వినిపిస్తున్న పేరు ఇది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం పెద్దపీట వేస్తున్నాయి. సేంద్రియ కూరగాయలు, ధాన్యం... ఇలా ప్రత్యేకంగా దుకాణాలు కూడా వెలుస్తున్నాయి. ఇలాంటి సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వాలు సున్నా బడ్జెట్ సహజ సేద్యం(జడ్‌బీఎన్‌ఎఫ్) పేరుతో ప్రాజెక్టు నడుపుతోంది. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ సంస్థ(ఏపీసీఎన్‌ఎఫ్)గా దీనిని మార్పు చేశారు. అయితే, ఇంతటి ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్టులో సేవలందిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి ఏడాది కాలంగా గౌరవ వేతనం అందడం లేదు.

● ఏడాది కాలంగా గౌరవ వేతనం లేదు

జిల్లాలో 153 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని 168 గ్రామ పంచాయితీల్లో 38,751 ఎకరా ల్లో ప్రకృతి వ్యవసాయం చేసేలా లక్ష్యాన్ని పెట్టుకుని ప్రణాళికలు రూపొందించారు. దీనికోసం గ్రామ, మండల, యూనిట్ స్థాయిలో సీఆర్‌పీలు, మెంటార్లు, ప్లాంట్ సైంటిస్టులు, మాస్టర్ ట్రైనర్లు, ఎల్2, ఎల్3 పేర్లతో దాదాపు 420 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బందికి నెలకు రూ.6వేల నుంచి రూ.9వేల వరకు గౌరవ వేతనం ఉంటుంది. ఎల్1కు రూ.22వేల నుంచి రూ.27,500, ఎల్2కు రూ.11వేల నుంచి రూ.14 వేల వరకు, మాస్టర్ ట్రైనర్లకు రూ.32వేల వరకు గౌవర వేతనాలు అందిస్తున్నారు. మొత్తంగా వీరందరికీ కలిపి నెలకు దాదాపు రూ.28లక్షల వరకు చెల్లింపులు ఉంటాయి. అయితే గతేడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వీరికి ఒక్క రూపాయి వేతనం అందలేదు. నిత్యం క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండేందుకు సొంత నగదు వెచ్చించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన వ్యవసాయ పద్ధతులు తెలుసుకుని గ్రామల్లోని రైతులకు తెలియ జేస్తున్నామని, ఇచ్చే తక్కువ గౌరవ వేతనం కూడా సక్రమంగా ఇవ్వకపోతే తామెలా బతకాలని వాపోతున్నారు.

ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతున్నాం

ఏపీసీఎన్‌ఎఫ్ కింద జిల్లాలో ఎంతో మంది సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు సేవలందిస్తు న్నారు. వారి గౌరవ వేతనాలకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి పంపుతున్నాం. ఏడాది కాలంగా బిల్లులు ఇవ్వలేదు. త్వరలోనే వారికి వేతనాలు అందుతాయి.

- మాలకొండయ్య, డీపీఎం, ఏపీసీఎన్‌ఎఫ్



పొలంలో రైతులకు సూచనలిస్తున్న ఏపీసీఎన్‌ఎఫ్ డీపీఎం, సిబ్బంది (ఫైల్)

కొత్తపల్లిలో విద్యుత్ లైన్లకు మరమ్మతులు

- వ్యవసాయానికి సరఫరా పునరుద్ధరణ

కావలి రూరల్, ఫిబ్రవరి 28: కావలి మండలం కొత్తపల్లిలో బుధవారం విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టారు. అనంతరం వ్యవసాయానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఈ నెల 23న కొత్తపల్లిలో వ్యవసాయ విద్యుత్ కోతల తో ఎండుతున్న వరిపైరు అనే కథనం, అలాగే 28న మూడు రోజులుగా విద్యుత్ లేక ఎండుతున్న వరి అనే కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలతో ఆ శాఖ ఏఈ శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది గ్రామానికి వెళ్లి విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేయించారు.

డిగ్రీ పరీక్షల్లో ఒకరి డిబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన డిగ్రీ ఒకటో సెమిస్టర్ పరీక్షల్లో ఒకరు డిబార్ అయినట్లు పరీక్షల నిర్వా హణాధికారిని డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలి పారు. పరీక్షలకు 7,798 మందికిగాను 7,211 మంది హాజరు కాగా, 587 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. వెంకటగిరిలోని ఈఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో ఓ విద్యార్థి డిబార్ అయినట్లు తెలిపారు.

పంచాయతీల్లో విద్యుత్ బకాయిలు వసూలు చేయాలి

- ఎస్ఈ విజయన్

నెల్లూరు (జడ్పీ), ఫిబ్రవరి 28: గ్రామ పంచాయతీల నుంచి విద్యుత్ బకాయిలు వసూలు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ ఆ శాఖ ఏఈలను ఆదేశించారు. బుధవారం ఆయన ఏఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయని, వాటి నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి ఆదేశాలు జారీ చేసి ఉన్నందున ప్రతి గ్రామంలో బకాయిలు వసూలు చేయాలన్నారు. బకాయిల వసూళ్లపై ఏఈలు నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

టీడీపీ ఫ్లెక్సీల చించివేత

- ఇది వైసీపీ శ్రేణుల పనేనని ఆరోపణ
- పాతూరులో హద్దు మీరుతున్న అల్లరి మూకలు

కావలి, ఫిబ్రవరి 28: కావలి పట్టణం పాతూరులో బుధవారం తెల్లవారుజామున కొందరు అల్లరి మూకలు టీడీపీ ఫ్లెక్సీలను చించి వేశారు. బుధవారం వాటిని చూసిన టీడీపీ శ్రేణులు ఉగ్రులై అక్కడ ఆందోళన చేపట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కృష్ణుడి బొమ్మ సెంటర్ నుంచి అక్కమ్మ బావి సెంటర్ వరకు కట్టిన ఫ్లెక్సీలన్నింటిని చించి వేయడంతో ఇది వైసీపీ మూకల పనేనని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కాగా పాతూరులో మంగళవారం రాత్రి యువత గొడవలతో పోలీసులు అక్కడే ఉండి స్థానిక వైసీపీ నేతలతో చర్చించి యువతను అదుపులో ఉంచుకోకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అయినా తెల్లారేసరికి టీడీపీ ఫ్లెక్సీలను చించి వేశారంటే అల్లరి మూకలు ఎంత బరితెగించారో తేటతెల్లమవుతోంది. అయితే ఒకటో పట్టణ సీఐ రాజేష్ పాతూరులో ముగ్గురు వ్యక్తుల మధ్య పాత గొడవలు ఉన్నాయని, వారిలో ఒకరైన రవీంద్రరెడ్డి ఫొటో టీడీపీ ఫ్లెక్సీలలో ఉన్నందున హజరత్‌రెడ్డి, ఈశ్వరరెడ్డిలు ఫ్లెక్సీలు చించివేశారని, వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఆ ముగ్గురి మధ్య వివాదానికి టీడీపీ ఫ్లెక్సీలు పూర్తిగా చించివేయడానికి కారణం కాదని, దాని వెనుక బలమైన శక్తులు చేరి పాతూరులో పుంజుకుంటున్న టీడీపీని భయపెట్టేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. పోలీసులు విచారించి కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ వివాదం మరింత ముదిరి ఎన్నికల నాటికి లా అండ్ ఆర్డర్ సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.



వైసీపీ మూకలు చించివేసిన ఫ్లెక్సీని చూపిస్తున్న టీడీపీ శ్రేణులు

అంబేడ్కర్‌ను దళిత నాయకుడిగా చూపొద్దు : బీటీఏ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 28: నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను దళిత నాయకుడిగా ప్రశ్న పత్రాలలో రూపొందించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ అన్నారు. ఎఫ్ఏ పరీక్షల్లో 8వ తరగతి సోషల్ పేపర్‌లో 5వ ప్రశ్నగా దళిత ఉద్యమ నాయకుడు ఎవరు అని ఇచ్చారన్నారు. దీనికి జవాబుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ప్రచురించడాన్ని ఆక్షేపిస్తున్నామన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందించారు. రమేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, బహుభాషా కోవిదుడైన అంబేద్కర్‌ను ఓ వర్గానికి పరిమితం చేయడం సరికాదన్నారు. ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ జయంతిని జ్ఞాన దినోత్సవంగా ప్రకటించిన విషయం అందరికీ తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాన ప్రసాద్, నాయకులు చిన్నయ్య, కృష్ణ, ప్రసాద్, డేనియల్ శ్రీనివాస్ బౌద్ తదితరులు పాల్గొన్నారు.



డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న బీటీఏ నాయకులు

వేదగిరీశుడి సన్నిధిలో నైమిశారణ్యం పీఠాధిపతి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28 : మండలంలోని వేదగిరి క్షేత్రం లక్ష్మీనరసింహస్వామిని నైమిశారణ్యం పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతి బుధవారం దర్శించుకున్నారు. ముందుగా ఆయనను అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఆహ్వానించింది. ఆలయ విశిష్టతను వివరించింది. స్వామి, అమ్మవార్లకు పూజల అనంతరం పీఠాధిపతి భక్తులతో అభిభాషించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈవో గిరికృష్ణ, ప్రధాన అర్చకుడు భాస్కరాచార్యులు పాల్గొన్నారు.



స్వామి వారి సన్నిధిలో పీఠాధిపతి

ఐసీఏఐ కమిటీ నియామకం



ఐసీఏఐ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న యువరాజేష్

వెంకటాచలం, ఫిబ్రవరి 28 : నెల్లూరు బ్రాంచ్ ఐసీఏఐ కమిటీ బుధవారం ఏర్పాటైంది. వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద ఉన్న ఐసీఏఐ భవన్‌లో ఈ కమిటీ బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా ఎస్ యువరాజేష్, వైస్‌చైర్మన్‌గా ఎస్‌వీ సుధామహేష్, సెక్రటరీగా ఏ బాలఓబులు, ట్రెజరర్‌గా జీ అరుణకుమార్, విద్యార్థి విభాగం చైర్మన్‌గా వీఎల్ హరిశంకర్, ఎంసీ మెంబరుగా తీగల వెంకట మాధురిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌సీ ఆఫ్ ఐసీఏఐ చైర్‌పర్సన్ ఏటీ గీతా, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్ డీ ప్రసన్నకుమార్, దయానివాస్‌శర్మ, ఎం సునీల్‌కుమార్, ముప్పాల సుబ్బారావు, ఆర్ చెంగల్‌రెడ్డి సమక్షంలో కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత ఐసీఏఐ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువరాజేష్ మాట్లాడుతూ నెల్లూరు ఐసీఏఐలో సెమినార్లు, వర్క్‌షాపుల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందిస్తాన్నారు. పన్ను చట్టాలలో మార్పులను సభ్యులకు తెలియపరస్తామని చెప్పారు. ఐసీఏఐ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

సైన్స్ జీవన విధానం : వీఎస్‌యూ వీసీ



ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న వీసీ సుందరవల్లి

వెంకటాచలం, ఫిబ్రవరి 28 : సైన్స్ ఒక సబ్జెక్టు మాత్రమే కాదని, అది ఓ జీవన విధానమని వీఎస్‌యూ వీసీ సుందరవల్లి తెలిపారు. మండలం లోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 1928 శాస్త్రీయ చరిత్రలో కీలక ఘట్టమన్నారు. సైన్స్‌లో నోబెల్ బహుమతిని అందుకున్న మొదటి ఆసియా వ్యక్తిగా సర్ సీవీ రామన్ నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అధికారి వీ కిరణ్‌కుమార్, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ విజయానంద్‌కుమార్‌బాబు, సీహెచ్ విజయ, టీ వీరారెడ్డి, డాక్టర్ సీహెచ్ వెంకట్రాయులు తదితరులు పాల్గొన్నారు.

వరిగొండ వైద్యాధికారిపై విచారణ

తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 28 : మండలంలోని వరిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి దామవరపు నరసింహా రావుపై డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బ్రిజిత బుధవారం విచారణ చేప ట్టారు. ఇటీవల ఆయన పీహెచ్‌సీలో పని చేస్తున్న 22 మంది నర్సులపై అసభ్యం గా మాట్లాడడమే కాకుండా, బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సమగ్ర విచారణ చేపట్టారు. విచారణ నివేదికను డీఎంహెచ్‌వోకు అందచేస్తామని ఆమె తెలిపారు. గతంలో ఆయన అల్లీపురం, కోడూరు పీహెచ్‌సీల్లో పనిచేసినప్పుడు కూడా ఆరోపణలు వచ్చాయని ఆమె వివరించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

అల్లూరు, ఫిబ్రవరి 28 : బోగోలు మండలం చెన్నారాయునిపాలెంలో బుధవారం ఓ వ్యక్తి అప్పుల బాధ తట్టుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. దగదర్తి మండలం ఊచగుంటపాలెంకు చెందిన షేక్ చాంద్‌బాషా (39)కు వివాహమై భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఆయన రెండేళ్ల క్రితం బోగోలు మండలం చెన్నారాయునిపాలెంలోని భార్య పుట్టింటికి ఇల్లరికం వచ్చి భార్యా పిల్లలతో కలసి నివశిస్తున్నాడు. రైతుగా జీవనం సాగిస్తున్న ఆయన ఎక్కు అప్పులు చేయడంతో కుటుంబంలో తరచూ వివాదాలు జరిగేవి. ఈ క్రమంలో బుధవారం ఇంట్లో వివాదం జరగడంతో మనోవేదనతో పొలాల్లోకి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకున్నాడు. గమనించిన చుట్టుపక్కల వారు హుటాహుటిన చాంద్‌బాషాను కిందికు దించి చికిత్స నిమిత్తం అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో బాధితులు స్థానిక పోలీస్‌స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



షేక్ చాంద్ బాషా(ఫైల్)

కోడిపందేలపై పోలీసుల దాడులు

మనుబోలు, ఫిబ్రవరి 28: మండలంలోని కట్టువపల్లి సమీపంలో కోడిపందేల స్థావరాలపై పోలీసులు మంగళవారం రాత్రి దాడులు చేశారు. కట్టువపల్లి, బద్దెవోలు గ్రామాల సమీపంలోని పొలాల్లో కోడి పందేలు వేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4,100 నగదు, 2 కోళ్లు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎస్ఐ అజయ్‌కుమార్, కానిస్టేబుల్ మాధవ్, రమేష్, రబ్బాని, మధు, నరేష్, ఇస్మాయిల్, హోంగార్డులు ఆదిశేషయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

● పేకాట స్థావరంపై..


సీతారామపురం, ఫిబ్రవరి 28: సీతారామపురం సమీపంలోని కిచ్చాయకుంట అటవీ ప్రాంతంలోని పేకాట స్థావరంపై బుధవారం ఎస్ఐ అనూష తమ సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.46,610 లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సైదాపురం, ఫిబ్రవరి28: మండలలోని గులించెర్లలోని దళితవాడకు చెందిన కుంచం ప్రకాష్ (40) ఈ నెల 26న హత్యాయత్నానికి గురై య్యాడు. చికిత్సనిమిత్తం కుటుంబ సభ్యులు అతన్ని నెల్లూరు ఓ ప్రైవెట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కుటుంబ వివాదాలతో ప్రకాష్ అదే ప్రాంతానికి చెందిన చాట్ల రమేష్ మధ్య కుటుంబ వివాదాలున్నాయి. ప్రకాష్ కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి ..

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 28: నెల్లూరులోని కొండాయపాళెం గేటు వద్ద రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల సమాచారం మేరకు... సుమారు 40 నుంచి 45 ఏళ్ల వయసున్న వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్ఐ హరిచందన ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలిచారు. మృతదేహంపై తెలుపు రంగు మీద పసుపు గీతలున్న ఫుల్ హాండ్స్ షర్టు, నలుపు రంగు షార్ట్ ఉన్నాయని, ఇతర ఆధారాలు లభించలేదని ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	156
లేయర్ లైవ్	72
స్కిన్ చికెన్	270
స్కిన్‌లెస్	300
లేయర్	122

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 5919
వెండి కిలో ధర	రూ. 71,300
వెండి ఒక గ్రాము	రూ. 73.30

పకడ్బందీగా 'పది' పరీక్షలు : డీఈవో

కావలిటౌన్, ఫిబ్రవరి 28: పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి పీజేవీ రామారావు సూచించారు. బుధవారం శాంతినగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో కావలి, కందుకూరు డివిజన్లకు చెందిన విద్యాశాఖాధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా డీఈవో రామారావు మాట్లాడుతూ మార్చి 18 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎక్కడా లోటుపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యాశాఖలో రోజురోజుకు నూతన ఇన్నోవెంటల్ ప్రోగ్రాంలు వస్తున్నాయని, విద్యాశాఖ అమలు చేసే ప్రతి ప్రోగ్రాం విజయవంతంగా జరగాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలపై ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో పీ.రఘురామయ్య, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి, కావలి ఎంఈవో 2 వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సరుకులేవి!?

- ప్రీస్కూల్ చిన్నారులకు అందని బియ్యం, కందిపప్పు
- గర్భిణులు, బాలింతలకూ అరకొరగానే పంపిణీ

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 28 : ఫిబ్రవరి నెల గడిచిపోతున్నా ప్రీ స్కూల్ చిన్నారులకు ఇవ్వాల్సిన సరుకులు అంగన్‌వాడీ కేంద్రాలకు చేరనేలేదు. వారికి ప్రభుత్వం బియ్యం, కంది పప్పు, నూనె సరఫరా చేస్తుంది. ఈ వస్తువులతో కేంద్రంలో కార్యక ర్తలు భోజనం తయారు చేసి చిన్నారులకు వడ్డించాలి. ఈ సరుకుల కోసం అంగన్ వాడీ కార్యకర్తలు డీలర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తు న్నారు. ప్రభుత్వం సరుకులు పంపిణీ చేయక పోవడంతో కార్యకర్తలే తమ సొంత నిధులు వెచ్చించి భోజనం తయారు చేసి చిన్నారులకు వడ్డిస్తున్నారు. మరోవైపు టేక్ హోం రేషన్, గర్భిణీలకు, బాలింతలకు సరఫరా చేసే సరుకుల పంపిణీలోనూ కోత విధించారు. సరుకులు పూర్తిగా సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారులు వాదనకు దిగుతున్నారని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు.

● ఎలా వండి పెట్టాలి.. ?

ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సీతారామపురం, దుత్తలూరు, ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో 208 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటి పరిధిలో ప్రీస్కూల్ చిన్నా రులు 1,745, బాలింతలు, గర్భిణీలు 1,164, టేక్ హోం రేషన్ చిన్నారులు 2,833 మంది ఉన్నారు. ప్రభుత్వం ఈ కేంద్రాలకు బియ్యం, కందిపప్పు, నూనె సరఫరా చేయలేదు. టేక్ హోం రేషన్ చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు అందించే పోషకాహార కిట్ల పంపిణీలో సైతం కోత విధించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుకులు పంపిణీ చేయకుండా భోజనం ఎలా తయారు చేయాలని కార్యకర్తలు మండిపడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళితే ఎలాగోలా వండి పెట్టండంటూ ఉచిత సలహా ఇస్తున్నారని వాపోతున్నారు.



ఉదయగిరి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ఉన్నతాధికారులకు నివేదించాం..

సరుకుల కోత విషయమై ఉన్నతాధికారులకు నివేదించాం. అంగన్‌వాడీల సమ్మె కాలంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేశారు. ఆ సమయంలో వేలిముద్రలు సక్రమంగా వేయించకపోవడంతో కేంద్రాలకు సరుకుల పంపిణీలో కోత పడింది.

- పచ్చవ లావణ్య, సీడీపీవో, ఉదయగిరి

● సమ్మె కారణంగానేనా..?

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్ వాడీలు గతేడాది డిసెంబరు 12 నుంచి జనవరి 17 వరకు సమ్మె చేశారు. సమ్మె కాలంలో సచివాలయ సిబ్బంది కేంద్రాల నిర్వహణ చేపట్టారు. సిబ్బంది డీలర్ల వద్ద నుంచి సరుకులు తీసుకురావడం, లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేపట్టారు. ఆ సమయంలో రికార్డుల్లో నమోదు చేయకపోవడం, వేలిముద్రలు వేయకపోవడంతో నిల్వల్లో తేడాలు వచ్చాయి. దీంతో ఫిబ్రవరి నెలలో ప్రీస్కూల్ చిన్నారుల సరుకుల పంపిణీలో కోత విధించారని అధికారులు తెలుపుతున్నారు.

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరం



ఆత్మకూరులో శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శనను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 28: ప్రతివిద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని అపస్మా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈగ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం న లంద, శ్రీనివాస ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో నిర్వహించిన జాతీయ సైన్సు దినోత్సవంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ప్రయోగాత్మక విద్యనందించినప్పుడే వారికి సైన్సుపై ఆసక్తి పెరుగుతుందన్నారు. నలంద హై స్కూల్‌లో 150 ప్రపంచదేశాల శాస్త్రవేత్తలు, పరిశోధకుల ఫొటోలతో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. శ్రీనివాస హైస్కూల్‌లో విద్యార్థులు నూతన నమూనాలను ఆవిష్కరించి ప్రదర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ దినోత్సవం సందర్భంగా సర్ సీవీరామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నలంద స్కూల్ డైరక్టర్ ఈగ రత్నమ్మ, శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు మస్తాన్‌షరీఫ్ పాల్గొన్నారు.

సంగం: సంగం, గాంధీజనసంఘం, దువ్వూరు, తరుణవాయి, కొరిమెర్ల, మర్రిపాడు, అన్నారెడ్డిపాళెం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు సుజనాత్మకతతో తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ దినోత్సవ ప్రదర్శనకు నెల్లూరు రామచంద్రారెడ్డి, ప్రజావైద్యశాల సీనియర్ వైద్యులు డాక్టర్ ఎంవీ రమణయ్య పాల్గొని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లను పంపిణీ చేశారు. .

ఉదయగిరి రూరల్: దాసరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈవో షేక్ మస్తాన్ వలి పాల్గొని విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. ఉత్తమ ప్రయోగాలకు బహుమతు లు అందజేశారు. గండిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంసీ చైర్మన్ షేక్ రియాజ్ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాబీరా బేగం, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: గడ్డంవారిపల్లి, బిజ్జంపల్లి, అప్పసముద్రం, గండిపాలెం, వెంకట్రామనగర్, ఉదయగిరి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలు మాలకొండయ్య, కరీముల్లా పాల్గొన్నారు.

వరికుంటపాడు: నార్త్‌కొండాయపాళెం ఉన్నతపాఠశాలలో జేవీవీ, మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైవీ సుబ్బయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, చలం, చెన్నకేశవులు పాల్గొన్నారు. వరికుంటపాడు ఉన్నత పాఠశాలలో రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చేజర్ల: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి విద్యార్థి బాల్యం నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు.

కందుకూరు: స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు ఎన్వీ శ్రీహరి, డాక్ట రు నరేంద్ర, కృష్ణ శర్మ, బి.కమలబాబు, డాక్టరు తిరుపతిస్వామి, డాక్టరు అనూ ష, డాక్టరు హనుమంతరావు, కె. శ్రీనివాసులు, జోనాఫిలిప్ పాల్గొన్నారు. సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ జి.రామారావు, హెచ్‌ఎం హరిబాబు పాల్గొన్నారు.

ఉలవపాడు: ఉలవపాడు శాంతినికేతన్ పాఠశాలలో చిన్నారులు పలు నాముసాలను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రదర్శన విద్యార్థులకు కరస్పాండెంట్ వైఎస్‌ఆర్ బాపూజీ బహుమతులు అందజేశారు. పెదపట్టపుపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సలీంబాషా ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం చేశారు.

కొండాపురం: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కలిగిరి: స్థానిక పవిత్ర స్కూల్‌లో కరస్పాండెంట్ మాదాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నారాయణ, మాల్యాద్రి, ప్రవీణ, సురేఖ, జ్యోత్స్న, అనిత, సుధ, తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం: పెంట్రాల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రయోగాలు, నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు మోహన్‌రావు, ఉపాధ్యాయులు హైమా రాణి, శ్రీనివాసాచారి, లక్ష్మీనారాయణ, సంధ్యారాణి పాల్గొన్నారు.

కావలిటౌన్: వీఎస్‌యు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. క్రాంతి పాఠశాలలో విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్‌కిరణ్ ఎగ్జిబిట్స్ తిలకించారు. జేవీవీ పట్టణ శాఖ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ భవనంలో జరిగిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డాక్టర్ రవికుమార్, నళినిపద్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: కడనూతల ఆర్‌ఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సైన్స్ ఎక్స్‌పో 2024 పేరుతో చంద్రశేఖర్ వెంకటరామన్ ఎఫెక్ట్‌ను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పీవీఎన్‌రెడ్డి తెలిపారు. పాతబిట్రగుంట, జలదంకి, ఏకలవ్య మోడల్ స్కూల్, చంద్రశేఖరపురం, ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్, గౌరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్ ఎక్స్‌పో ప్రాజెక్టు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ఏవో ఆర్వీ రమణారెడ్డి, సైన్స్ ఎక్స్‌పో అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ జగదీష్ నగదు బహుమతులు అందచేశారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



కలిగిరి : నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ఉలవపాడు : శాంతినికేతన్‌లో ..



సంగం: నమూనాలు పరిశీలిస్తున్న...

నూరు శాతం పోలియో చుక్కలు వేయాలి

ఉలవపాడు: మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్ల లోపు చిన్నారులకు నూరుశాతం పోలియో చుక్కలు వేయాలని కరేడు పీహెచ్‌సీ వైద్యుడు కె.శ్రీనివాసరావు సూచించారు. బుధవారం పీహెచ్‌సీలో అంగన్‌వాడీలు, ఆశాలు, ఏఎన్‌ఎంలకు అవగాహన కల్పించారు.

టైలర్ల అభ్యున్నతికి కృషి చేస్తా

- టైలర్స్ దినోత్సవంలో కావ్య కృష్ణారెడ్డి



కావలిటౌన్ : కావ్యను సత్కరిస్తున్న టైలర్లు



ఆత్మకూరు : ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

కావలిటౌన్, ఫిబ్రవరి 28: టైలర్ల అభ్యున్నతికి కృషి చేస్తానని టీడీపీ కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏవీఎస్ కల్యాణ మండపంలో టైలర్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావ్య కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్‌కిరణ్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరా వేదగిరి, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు టైలర్ల సంక్షేమం కోసం సమకూర్చిన విరాళం రూ.50 వేలు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి సమకూర్చిన రూ.30వేలను, పీఎస్సార్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సమకూర్చిన రూ.10వేలను వారి ప్రతినిధులు సంఘం నేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రఫీ, ఎస్‌ఆర్‌ఎం రెహమాన్, వేణు, రమేష్, జమీర్, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

అల్లూరు : చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి సహకార సంఘాల ద్వారా రాయితీలు ఇస్తున్నారో దర్జీలకు కూడా అదేవిధంగా ఇవ్వాలని టైలర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు కావలి కృష్ణ కోరారు. దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అల్లూరు ఇరిగేషన్ బంగ్లా నుంచి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ కాంట్రాక్టర్లకు కాకుండా దర్జీలకు ఇవ్వాలని, 50 ఏళ్ల దాటిన వారికి పింఛన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, షహెబ్, వెంకటేశ్వర్లు, కాలేషా, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

లింగసముద్రం : మండల టైలర్ల అసోసియేషన్‌లో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టైలర్స్ గౌరవ అధ్యక్షుడు కేవీ.రత్నం మృతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంగిరెడ్డి రమేష్, నాయకులు బి.శ్రీను, ఎం.వెంకట్రావు, కె.రమణయ్య, టి.వీరాంజనేయులు, కె.వెంకట కొండయ్య, బి.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రెడీమెడ్ దుస్తుల ఉత్పత్తి ఎక్కువతున్న క్రమంలో టైలర్లు జీవనోపాధి కోల్పోతున్నారని వారి ప్రధాన సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని ఏఎంసీ మాజీ చైర్మన్లు ఇందూరు వెంకటరమణారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి కె డేవిడ్‌రాజు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ అన్నారు. టైలర్స్‌డే సందర్భంగా టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ మహబూబ్‌బాష, సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, యస్దానీ బాష, రవూఫ్, రఫి, గోరీ సుల్తాన్, రహీం పాల్గొన్నారు.

ఏఎస్ పేట : కేఎస్‌ఆర్ టైలర్స్ అసోసియేషన్ సభ్యులు దర్గా సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు షేక్ జంషీద్, పఠాన్ బాబు, నయిమ్, భాస్కర్, మునీర్, ఖాజారంతుల్లా పాల్గొన్నారు.

సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కావలి, ఫిబ్రవరి 28: సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.పెంచలనరసయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ బుధవారం కావలి ఏరియా వైద్యశాల నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెంచలయ్య, కృష్ణమోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక శీనయ్య, కే.క్రాంతి కుమార్, ఒంగోలు రమేష్, శివకోటయ్య, కే.బాబు, అనిత, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, సునీత, రాగమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు



గురుకులం ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న సీఐ

లింగసముద్రం, ఫిబ్రవరి 28 : మార్చి 1 నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కె.స్నేహలత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేది లేదన్నారు. ఈ పరీక్ష కేంద్రంలో జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు 195 మంది పరీక్షలు రాయనున్నారని చెప్పారు. పరీక్ష కేంద్రంలో మంచినీరు, వైద్యంతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

పరీక్షలు ప్రశాంతంగా రాసి విజయం సాధించాలని గుడ్లూరు సీఐ జీ సుబ్బారావు విద్యార్థినులకు సూచించారు. పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల కళాశాలను సందర్శించి ఇంటర్ విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత, డిపార్ట్‌మెంటల్ అధికారి కాశీరాం, ఇన్విజిలేటర్లతో మాట్లాడారు. పరీక్షా కేంద్రం వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అన్నప్రసాద భవనానికి విరాళం

కందుకూరు, ఫిబ్రవరి 28: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నప్రసాద భవనానికి అనంతసాగరం గ్రామానికి చెందిన భైరపనేని శ్రీనివాసరావు, ధనమ్మ దంపతులు బుధవారం రూ.25వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసంఘం కమిటీ సభ్యులు కేవీఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకటనరసింహం, నలబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

బిట్రగుంట, ఫిబ్రవరి 28: గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో జమీఉల్లా అన్నారు. బోగోలు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సుజాత అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కౌశల్య, సుందర్ రాజ్, సర్పంచు మాచర్ల, జడ్పీటీసీ కీర్తన, నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు మాల్యాద్రి, ఏవో గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించం

కావలి, ఫిబ్రవరి 28: మా కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని టీడీపీ కావలి అభ్యర్థి కావ్య క్రిష్టారెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని పాతూరులో బుధవారం సాయంత్రం పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అందరూ కలిసి మెలసి ఉండే పాతూరులో వైసీపీ చిచ్చు పెట్టేందుకు మంగళవారం రాత్రి టీడీపీ ఫ్లెక్సీలను చించి వేయించిందన్నారు. ఇక్కడ పంట కాలువలు, ప్రభుత్వ భూములు ఆక్రమించి, రైతుల పొలాలు కొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న వారి నుంచి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా వసూలు చేసి రైతులకు న్యాయం జరిగేట్లు చేస్తామన్నారు.

క్రీడల్లోనూ వైసీపీ రాజకీయం

క్రీడల్లోనూ వైసీపీ రాజకీయం చేసి మేటి క్రీడాకారులను రాష్ట్రం నుంచి తరిమేస్తుందని టీడీపీ కావలి అభ్యర్థి కావ్య క్రిష్టారెడ్డి తెలిపారు. క్రికెట్ టీంలో 17వ స్థానంలో ఉన్న వైసీపీ నేత కుమారుడిని తెలుగుతేజం, టీం ఇండియా టెస్ట్ స్పెషలిస్ట్ హనుమవిహారి మందలించాడనే కారణంతో ఆయనను ఆంధ్రా రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలగేలా ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఒత్తిడి చేసిందన్నారు. ఈ విధానం సరైంది కాదన్నారు.

రైతులు పంట నమోదు చేయించుకోవాలి

అల్లూరు, ఫిబ్రవరి 28 : ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని ఇన్‌చార్జి వ్యవసాయాధికారి లలిత పేర్కొన్నారు. అల్లూరుపేట గ్రామంలో బుధవారం పంట నమోదు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట వివరాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ డేటాలో నమోదు చేయించుకుంటే పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

అల్లూరు, ఫిబ్రవరి 28 : వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ అంశాలపై అధికారులు తమ నివేదికలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేణమ్మ, ఉపాధ్యక్షుడు గుమ్మడి సురేంద్ర, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

దగదర్తి(బిట్రగుంట), ఫిబ్రవరి 28: దగదర్తి మండలం సున్నపుబట్టి సమీపంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని 35 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. ఎస్సై మరిడినాయుడు కథనం మేరకు.. మంగళవారం కావలి మార్గంలో రోడ్డు పక్కన గుర్తుతెలియని యువకుడి పడి ఉండడాన్ని గుర్తించిన కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడంతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నారంపేటలో బీజేపీ ప్రజాపోరు



ప్రజాపోరులో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 28: నారంపేటలో బుధవారం బీజేపీ నాయకులు ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను తన పథకాలుగా వైసీపీ ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలు చేసుకుంటుందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, చెంచురెడ్డి, రామసుబ్బయ్య, మహిళా మోర్చ నాయకురాలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ఉదయగిరి, ఫిబ్రవరి 28: దుత్తలూరు, కలిగిరి ప్రాంతాల్లో త్వరలో శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని 12 ఆర్‌బీకేలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు అందుతున్న ఎరువుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి బలాజీనాయక్ ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

వరికుంటపాడు, ఫిబ్రవరి 28: అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి ఎండీ ఖాజారంతుల్లా కోరారు. బుధవారం స్థానిక వైఎస్‌ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో నిర్వహించిన అవగాహన ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం వైనారూత్, ఓబీ సలోమి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం



గ్రామోత్సవంలో శ్రీఅభయాంజనేయస్వామి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): నందిపాడు సెంటర్‌లో నూతనంగా నిర్మించిన అభయాం జనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం స్వామివారి గ్రామోత్సవం వైభ వంగా చేపట్టారు. ఈ సందర్భంగా నందిపాడు సెంటర్, బొటికర్లపాడు, శ్రీరామనగర్, శ్రీకృష్ణనగర్ ఉత్సవం సాగింది.

పల్స్ పోలియోపై అవగాహన

ఏఎస్‌పేట, ఫిబ్రవరి 28: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీలు, వాలంటీర్లకు ఏఎస్ పేట, చిరమన పీహెచ్‌సీ వైద్యులు మంజుల, జ్యోతిరాణిలు పల్స్‌పోలీయో నిర్వహణపై అవగాహన కల్పించారు. మండలంలో 5ఏళ్లలోపు పిల్లలు 1,959 మంది ఉన్నారని వారందరికీ చుక్కలు వేయించాలన్నారు.

దళితుల అభివృద్ధి శూన్యం

చేజర్ల, ఫిబ్రవరి 28: వైసీపీ ప్రభుత్వంలో దళితవాడల అభివృద్ధి శూన్యమని టీడీపీ దళిత నాయకుడు సోమవరపు హజరత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చేజర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. టీడీపీ హయాంలో 27 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దళితులను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు నారా చంద్రబాబును కొనియాడారు. జయరామయ్య, వెంకటకిష్టయ్య, తిరపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను కలిసిన కాకర్ల



ఉదయగిరిలో టీడీపీ నాయకులను సన్మానిస్తున్న కాకర్ల

ఉదయగిరి, ఫిబ్రవరి 28: నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ బుధవారం ఉదయగిరిలోని టీడీపీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కన్వీనర్ బయ్యన్నతో పాటు టీడీపీ నాయకులు గూడూరు వెంకటేశ్వర రావు, ఈజే ఆనందరావు, రియాజ్ తదితరులను శాలువాలతో సత్కరించారు. అందరూ కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గంలో టీడీపీని గెలిపించి నారా చంద్రబాబు, లోకేష్‌లకు బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట కాకర్ల సునీల్, తుమ్మల కిరణ్, జల్సా యాదవ్ ఉన్నారు.

వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి

మర్రిపాడు, ఫిబ్రవరి 28: వేసవికాలంలో అప్రకటిత కరెంట్ కోతలు లేకుండా చూడాలని ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో జరిగిన మం డల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా సకాలంలో కరెంట్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా జరుగుతున్న పనుల వివరాలు ఆరాతీశారు. ఉపాధిహామీ పనులు ఏప్రిల్ మొదటివారం నుంచి ప్రారంభమౌతాయని, జగనన్న సురక్ష కార్యక్రమంలో రక్త నమూనాలు సేకరించామని, అవసరం అయిన వారికి పరీక్షలు చేసి మందులు అందజేయాలన్నారు. మండలంలో 16లే అవుట్లలో జగనన్న ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఎవరూ ముందుకు రాలేదని వాపోయారు. మండలంలో వివిధరకాల సర్వీసులతో 212 కరెంట్ కనెక్షన్లు ఉండగా ప్రభుత్వానికి 3.38కోట్లు బకాయలు ఉన్నాయని వాటిని ఈ ఆర్థిక సంవత్సరం క్లియర్ చేయాలని ఆయా శాఖల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్‌రాజ్, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.

పనుల వద్ద వసతులు కల్పించాలి

ఉదయగిరి, ఫిబ్రవరి 28: ఉపాధి పనుల వద్ద కూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో క్షేత్ర సహాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండలు అధికమవుతుండడంతో పనుల వద్ద నీరు, నీడ ఉండేలా చూడాలన్నారు. కొలతల ప్రకారం పనులు నిర్వహించి కూలీలకు ప్రభుత్వం సూచించిన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు ఉప్పలపాడులో మంత్రి కాకాణి పర్యటన

అనంతసాగరం, ఫిబ్రవరి 28: ఉప్పలపాడులో గురువారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి వెంట ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొని గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని వివరించారు.

విజయీభవ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

మర్రిపాడు: ఏపిలగుంట, శెట్టసముద్రం, చిలకపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

కొండాయపాళెంలో విజయ సంకల్ప యాత్ర

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 28: కొండాయపాళెంలో బుధవారం జరిగిన విజయసంకల్ప యాత్రలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో నిరంతరం అభివృద్ధి కోసం పరితపించే తనను ఉదయగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఓబులరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, ఉప సర్పంచ్ ముర్తుజా, జేసీఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఉప్పుటూరి శ్రీనివాసులు, అక్కులరెడ్డి పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

సంగం, ఫిబ్రవరి 28: స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం సినార్డ్ సంస్థ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సినార్డ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.పి జవహర్, వ్యవసాయాధికారి శ్రీహరి సేంద్రయ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలు, లాభాలు.. రసాయన ఎరువుల వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. ప్రజా ప్రయోజనకరమైన సేంద్రయ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ, సినార్డ్ సంస్థ సిబ్బంది, రైతులు కృష్ణ, పెంచలయ్య, మండల ఆర్గనైజర్స్ సుధీర్ కుమార్, సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కొడవలూరు : షీల్డు, సర్టిఫికెట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



బుచ్చి : వాహన ప్రమాదాలు, వేగనియంత్రణపై ప్రయోగాత్మకంగా వివరిస్తున్న విద్యార్థిని తేజశ్విని



వెంకటాచలం : కనుపూరులో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 28: మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈవో-2 డీ జయరామనాయుడు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్.అహ్మద్‌బాషా, విద్యా కమిటీ చైర్మన్ ఆర్.స్వాతి, వైస్ చైర్మన్ వీ గిరిజాకుమారి, ఉపాధ్యాయులు కే వసంతలక్ష్మి, కే హెప్సీ విద్యుల్లత, బీ కృష్ణవేణి, వీవీ రత్నం, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు: స్థానిక శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో-2కె24 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు పవర్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎస్వీ గ్రూప్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ గుణశేఖర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం : స్థానిక బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాల, డీఎల్ఎన్ఆర్ హైస్కూలు, రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలు ఎస్. జ్యోతి ఆధ్వర్యంలో రహదారుల ప్రమాదాలను నివారించడం, వాహనాల వేగాన్ని తగ్గించడంపై విద్యార్థిని డీ తేజశ్విని ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో-1 దిలీప్‌కుమార్, ఎంఈవో-2 పీవీ. రత్నం, రిసోర్సు సభ్యులు గండికోట సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం : మండలంలోని కనుపూరు, నిడిగుంటపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కనుపూరు ఇన్‌చార్జ్ హెచ్‌ఎం జీ హరిత, నిడిగుంటపాళెం హెచ్‌ఎం సీహెచ్ చలపతి, సైన్సు ఉపాధ్యాయులు కే సురేఖ, శ్రీధర్, శరహా మరియన్, రమణరాజు, చెరుకూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ఎస్ఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చెంచుమోహన్, అలీషా, కరిష్మాల ఎగ్జిబిట్స్‌కు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు ప్రమీల, జీవదయమణి, శ్రీహరి, శ్రీదేవి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు : మండలంలోని మహమ్మదాపురం హైస్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవీ.రమణయ్య, ఎంఈవో శోభనాద్రి పాల్గొని ప్రసంగించారు. వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయగా, ప్రాజెక్టులను వారు తిలకించారు. నందిఅవార్డు గ్రహీత బి.పార్వతీశం పాటలతో అలరించారు. జేవీవీ నాయకులు ఎం.కృష్ణారావు, కామయ్య మ్యాజిక్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ రామకృష్ణయ్య, సైన్స్ ఉపాధ్యాయులు సులోచన తదితరులు పాల్గొన్నారు. అలాగే అమరావతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను కరస్పాండెంట్ సురేష్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలు పరిష్కరిస్తా... : దినేష్



ఇందుకూరుపేట : ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న దినేష్‌రెడ్డి



వెంకటాచలం : కనుపూరులో పర్యటిస్తున్న సోమిరెడ్డి తదితరులు

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 28 : అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాముడుపాలెం గిరిజనకాలనీలో బుధవారం ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతుంటే ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పట్టించుకోవడం లేదని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రావెళ్ల వీరేంద్రచౌదరి, చెంచుకిషోర్‌యాదవ్, బండ్ల ఉదయ్‌కుమార్, బండ్ల మల్లికార్జున, అవ్వారు ఏడుకొండలు, సింధూర కృష్ణ పాల్గొన్నారు.

● ఓటమి భయంతోనే రౌడీ రాజకీయాలు

ముత్తుకూరు : వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఓటమి భయంతో రౌడీ రాజకీయాలకు పాల్పడుతున్నారని ముత్తుకూరు మండల ఐటీ విభాగం నాయకులు తిరుమలశెట్టి సతీష్ విమర్శించారు. బ్రహ్మదేవం టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రచారంలో ఉన్న సోమిరెడ్డి పై వైసీపీ నాయకులు మారణాయుధాలతో దాడికి ప్రయత్నించడం హేయమన్నారు. ప్రశాంతంగా ఉన్న సర్వేపల్లి రాజకీయాలను నీచసంస్కృతికి దిగజార్చిన ఘనత కాకాణికే దక్కుతుందన్నారు. బ్రహ్మదేవంలో భూరీసర్వేని అడ్డం పెట్టుకుని పలు అక్రమాలకు పాల్పడేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 3వేల ఎకరాలను ముంపు నుంచి కాపాడే బుడ్డి డ్రయిన్ మరమ్మతులు చేయలేని కాకాణి రూ.26కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలిముత్తు, నన్నం దీనయ్య, పల్లాల రవీంద్ర, నాగేంద్ర, శివప్రసాద్, అత్తిపాటి సురేష్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

● వేధించడం కాకాణికి వెన్నతో పెట్టిన విద్య

పొదలకూరు : గ్రామాల్లో గొడవలు పెట్టి, టీడీపీ వారిని కేసులతో వేధించడం మంత్రి కాకాణికి వెన్నతో పెట్టినవిద్య అని టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, నాయకులు బొద్దులూరి మల్లికార్జున్‌నాయుడు, కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, అక్కెం సుధాకర్‌రెడ్డి, పులిపాటి వెంకటరత్నంనాయుడు, వెన్నపూస రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మనుబోలు మండలం కట్టువపల్లిలో ఓ వ్యక్తి సోమిరెడ్డిపైకి దాడికి వస్తే, మంత్రి కాకాణి టీడీపీ నాయకులపై కేసులు పెట్టించడం హేయమైన చర్యన్నారు.రౌడీ మూకలను, హిజ్రాలను రెచ్చగొట్టే సంస్కృతి ఆయనదని మండిపడ్డారు. కండలేరు, సోమశిల దక్షిణ కాలువ ద్వారా రైతులకు నీరు ఇవ్వకుండా పొలాలు బీడు పెట్టించారన్నారు. మండలంలో అక్రమ మైనింగ్ చేయడానికి వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో జమీర్, ఆడపాల సుధాకరరెడ్డి, ఆదాల సుగుణమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

● ప్రతిపక్షాలపై కేసులు పెట్టడంతో కాకాణి రికార్డు

వెంకటాచలం : ప్రతిపక్ష నాయకులపై మంత్రి కాకాణి లెక్కకుమించి కేసులు పెట్టించి, సరికొత్త రికార్డులు నెలకొల్పాడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని కనుపూరులో బుధవారం సాయంత్రం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ కట్టువపల్లిలో టీడీపీ నాయకులపై దాడి చేయడమే కాకుండా తిరిగి తప్పుడు కేసులు బనాయించారని దుయ్యబట్టారు. సర్వేపల్లిలో ఇరిగేషన్ పనులు చేయకుండానే రూ.150 కోట్లు మంత్రి దొబ్బేశాడని సోమిరెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సర్వేపల్లి ఇన్‌చార్జి సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మండల నాయకులు రాజాయాదవ్, ధనుంజయనాయుడు, రమేష్‌నాయుడు, బొమ్మి సురేంద్ర, దావా పెంచల్‌రావు, సాయినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాబు రాజేంద్రప్రసాద్ ఘన నివాళి

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 28 : మండలంలోని పల్లిపాడులో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో బుధవారం కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్. గొప్ప గురువుగా, న్యాయవాదిగా, మంచి రచయితగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశానికి ఎన్నో సేవలను అందించారన్నారు. ఆయన్ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న బీఎమ్మార్ తదితరులు

సైదాపురం : మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సిద్దలకోన సిమెంట్ రోడ్డును బుధవారం రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తిలు ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సైదాపురం, రాపూరు, కలువాయి మండలాల మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు ఎం. రవికుమార్, వైస్ ఎంపీపీ భాస్కర్, పీఏసీఎస్ అధ్యక్షుడు గోగినేని శివకుమార్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

వెంకటాచలం : మండలంలోని ఇస్కపాళెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రజాసత్తా ఆధ్వర్యంలో మన ఊరు - మన బడి కరపత్రాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ప్రజాసత్తా అధ్యక్షుడు పీ శోభన్ హెచ్ ఎం పార్వతీశం, పాల్గొన్నారు.

బుచ్చిలో టైలర్ల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి28: బుచ్చి నగర పంచాయతీతోపాటు మండలంలోని టైలర్లు బుధవారం టైలర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ భవన్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ జొన్నవాడ రోడ్డు, బస్టాండ్ సెంటర్, గాంధీబొమ్మ సెంటర్, చెన్నూరు రోడ్డు మీదుగా తిరిగి అంబేడ్కర్ భవన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన చిట్టిబాబు ఈవెంట్స్ వారి పాటలు, నృత్యాలు అలరించాయి. అనంతరం విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తిరవళ్లూరు మహేష్, ఖాజామొహిద్దీన్, కృష్ణారెడ్డి, దేవా, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం పట్ల నిబద్ధత కలిగి ఉండాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న వాణి

వెంకటాచలం, ఫిబ్రవరి 28 : ప్రతిఒక్కరూ సమాజం పట్ల నిబద్ధత కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి కే వాణి తెలిపారు. మండలంలోని రామాపురం ఎస్టీ కాలనీలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎవరో వస్తారు... ఏదో చేస్తారు.. అని అనుకోవడం మంచిది కాదన్నారు. ఎస్టీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమన్నారు. అనంతరం సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ భోజన వసతి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆర్‌వీ రమణ, పారా లీగల్ వాలంటీర్ వేణు, పాఠశాల హెచ్‌ఎం కే రవి, అంబాజీ, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న శోభన్‌బాబు

కోవూరు, ఫిబ్రవరి 28: ప్రజాసత్తా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పులగర శోభనబాబు మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ కోసం మంచివారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి ప్రజాసత్తా ద్వారా ఎన్నికల అవగాహన కోసం కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రజాసత్తా రాష్ట్ర కన్వీనర్ చింతల దయాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వీ లావణ్య, ఏ వినయ్‌కుమార్, హెచ్‌వోడీ డాక్టర్ టీ.రవికుమార్ తదితరులు మాట్లాడారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్, ప్రజాసత్తా సభ్యులు కె.సింధూజ, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సైదాపురం, ఫిబ్రవరి28: మండలంలోని ఊటుకూరు, జోగిపల్లి, రామసాగరం, పెరుమాళ్ళపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం మండల వ్యవసాయాధికారి హైమావతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపా యాలు కల్పించాలని బీఎల్వోలకు సూచించారు.

నెల్లూరు సిటీ, రూరల్
కోవూరు, సర్వేపల్లి

పరీక్షలకు ట్రాఫిక్ గండం



వీఆర్సీ సెంటర్‌కు వచ్చే మార్గంలో ట్రాఫిక్ జామ్ (ఫైల్)

- రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు
- ఇప్పటికే ప్రారంభమైన టెట్
- నగరంలో వాహన రద్దీపై విద్యార్థుల్లో ఆందోళన

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 28: పరీక్షల కాలం ప్రారంభమైంది... ఓ పక్క టెట్ పరీక్షలు జరుగుతుండగా శుక్రవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ పరీక్షలకు నగరంలోనే అధికంగా పరీక్ష కేంద్రాలను కేటాయించారు. నగరానికి 20 కిలోమీటర్ల పరిధిలోని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు నగరంలోని కేంద్రాలకు హాజరవుతుంటారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇంటర్ విద్యార్థులు పరీక్ష కేంద్రాలను పరిశీలించుకున్నారు. అయితే నెల్లూరు నగరంలో పరీక్షలు రాసే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ట్రాఫిక్ జామ్ విషయంలో కంగారు పడుతున్నారు.

నిరంతరం ట్రాఫిక్ జామ్

నగరంలోని స్టోన్‌హౌస్‌పేట, ఆత్మకూరు బస్టాండు కూడలి, వీఆర్‌సీ సెంటర్, మద్రాసు బస్టాండు కూడలి, రామలింగాపురం జంక్షన్ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ ప్రాంతాలకు దగ్గరగానే పరీక్ష కేంద్రాలు ఉండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇష్టానుసారంగా ఆటో స్టాండ్లు, నడిరోడ్డుపై ప్రైవేటు బస్సులు నిలిపి వేయడం, ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్, రాంగ్‌రూట్‌లో ప్రయాణాలు... ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో ట్రాఫిక్ అంతరాయానికి కారణాలు అనేకం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షల సమయాల్లో నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.



రోడ్డు మధ్యలో వాహనం నిలిపి గొడవ పడుతున్న సిటీ బస్సు, ఆటో డ్రైవర్లు

నేను రాగానే 43వేల ఇళ్లు ఇస్తా..!

● మాజీ మంత్రి పొంగూరు నారాయణ



నారాయణతో నస్రుల్లా, గ్లోబల్ వార్చిబాబు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 28 : వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల పాలనలో ఇక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, తాను గెలవగానే టీడీపీ ప్రభుత్వంలో 43వేల ఇళ్లు ఇస్తామని మాజీ మంత్రి, పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. బుధవారం 4, 47వ డివిజన్‌లో ఆయన బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి టీడీపీని గెలిపించాలని కోరారు. నిరుపేదలకు కావాల్సిన కూడు, గుడ్డ, నీడను టీడీపీ ప్రభుత్వం సాధ్యం చేసిందన్నారు. కానీ, వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వం రావటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు. కాగా, తన తండ్రి నారాయణను గెలిపించాలని డాక్టర్ సింధూర కోరారు. 45, 47 డివి జన్లలో ఆమె ఇంటింటికి తిరిగారు. నగరంలో వైసీపీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

● పొంగూరు నారాయణ గెలుపు కోసం కృషి చేస్తామని 43వ డివిజన్‌కు చెందిన నేతలు నస్రుల్లా, గ్లోబల్ వార్చిబాబు వెల్లడించారు. బుధవారం వారు నారాయణ, ఆయన కుమార్తె సింధూరను సత్కరించారు. అత్యధిక మెజార్టీతో నారాయణను గెలిపించుకుంటామన్నారు. కాగా, మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో నారాయణ సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమం గుండ్ల సుబ్బారెడ్డి తోట ప్రాంతంలో జరిగింది.

వృత్తి నైపుణ్యాన్ని పెంచడం చంద్రబాబుకే సాధ్యం

నెల్లూరు (సాంస్కృతికం): ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యం సాధించి ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని టీడీపీ నేత పొంగూరు నారాయణ అన్నారు. బుధవారం నెల్లూరు రోటరీ ఆడిటోరియంలో జరిగిన టైలర్స్ డే వేడుకకు నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. టైలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టైలర్స్ భవన్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టైలరింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే 'ఆడుదాం ఆంధ్ర'

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 28 : వైసీపీ పాలన లో క్రీడాభివృద్ధికి చేసిందేమీ లేదని, ఎన్నికల లబ్ధి కోసమే ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రచార ఆర్భాటం చేశారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ విమర్శిం చారు. నెల్లూరు లోని 52వ డివిజన్ అంకమ్మతల్లి వీధిలో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ నారాయణను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇక్బాల్, వెంకయ్య యాదవ్, రియాజ్, పాసామొహిద్దీన్, సుధీర్, చోటు, షాహినా, సుమన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

చేతికందుతున్న విద్యుత్ తీగలు

● మాదరాజుగూడూరులో పొంచి ఉన్న ప్రమాదం



కిందకు వాలిన విద్యుత్ వైర్లను చూపుతున్న ఎంపీపీ

నెల్లూరు రూరల్ : మండలంలోని మాదరాజుగూడూరు లో రైతులకు విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది. నెల్లూరు - ముత్తుకూరు రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే మార్గంలో ఎంజీ బ్రదర్స్ వెంచరు ఎదురుగా మోటా ర్లకు సరఫరా అవు తున్న విద్యుత్ వైర్లు కిందకు వాలా యి. ఇవి చేతికి అందుతుండ టంతో అటుగా పొలాల్లోకి వెళ్లే రైతులు భయా ందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలు మార్లు ఈ విష యాన్ని స్థానిక ఏఈ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని ఆరోపిస్తున్నారు. ఇప్ప టికైనా విద్యుత్ శాఖ స్పందించి తీగలను సరిచేయాలని ఎంపీపీ బూడిద విజయకుమార్ కోరారు.

రూరల్‌లో కొనసాగుతున్న వలసలు



టీడీపీలో చేరిన వారితో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నుంచి వలసలు కొనసాగుతున్నాయి. 32వ డివిజన్‌కు చెందిన సులేమాన్, ఆయన అనుచరులు బుధవారం టీడీపీలో చేరారు. వీరందరికీ రూరల్ టీడీపీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు. అలాగే 24వ డివిజన్‌కు చెందిన వైసీపీ నేత కొలను సుధీర్‌రెడ్డి కోటంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకుడు శైలేంద్ర బాబు, తోట సునీల్, సాబీర్‌ఖాన్, చెవిరెడ్డి అశోక్‌రెడ్డి, పులి హరికృష్ణ, భీమతాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హుండీల లెక్కింపు

నెల్లూరు(సాంస్కృతికం), ఫిబ్రవరి 28 : నగరంలోని ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో బుధవారం హుండీల లెక్కింపు జరిగింది. గతేడాది నవంబరు 16 నుంచి బుధవారం వరకు 105 రోజులలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా రూ.6,38,400 వచ్చింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ఆర్ శ్రీనివాసరావు, ధర్మకర్తలు, ఈవో, మల్లికార్జున్‌రెడ్డి పర్యవేక్షించారు.

రైలు ఢీకొని ఒకరి దుర్మరణం

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 28: నగరంలోని మాగుంటలేవుట్ అండర్ బ్రిడ్జి వద్ద రైలు ఢీకొనడంతో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్ఐ హరిచందన ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. రైలు వేగంగా ఢీకొనడంతో మృతదేహం నుజ్జునుజ్జుగా మారి అండర్ బ్రిడ్జి కిందకు వేలాడుతూ కనిపించింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రైళ్లలో సీనియర్ సిటిజన్స్‌కు రాయితీని పునరుద్ధరించాలి

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 28 : సీనియర్ సిటిజన్స్‌కు రైలు చార్జీల్లో రాయితీని పునరుద్ధరించాలని నెల్లూరు జిల్లా రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఐ లక్ష్మీ నారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. ఈ రాయితీ గతంలో టిక్కెట్టు ధరలో 40, 50 శాతంగా ఉండేదన్నారు. ప్యాసింజర్ రైళ్లలో టిక్కెట్టు ధరను రూ.30 నుంచి రూ. 10కి తగ్గించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాయితీని పునరుద్ధరించాలని కోరారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 28 : బుజబుజ నెల్లూరులోని శేష పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకత, ఆలోచనా శక్తితో సిద్ధం చేసిన ప్రాజెక్టులు ఆలోచింపచేశాయి. పాఠశాల కరస్పాండెంట్ బీ శేషు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా కలశాభిషేకం



అష్టలక్ష్మీ అమ్మవారికి కలశాభిషేకం

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 28 : నగరంలోని వీఆర్ హైస్కూల్ మైదానంలో జరుగుతున్న అష్టలక్ష్మీ యాగంలో భాగంగా బుధవారం అష్టలక్ష్మీ అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం వైభవంగా జరిగింది. ఈ అభిషేక జలాల్ని భక్తులపై ప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా పెరుమాళ్ ఆరాధన, అర్చనలు, బాలభోగ నివేదన, వేద విన్నపాలు, హోమాలు, భజనలు, కీర్తనలు జరిగాయి. అష్టలక్ష్మీ పీఠం వ్యవస్థాపకుడు పీతాంబరం రఘునాథాచార్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాగుంట లే అవుట్ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకుడు శ్రీధరాచార్యులకు అర్చక రత్న అవార్డు ప్రదానం చేశారు.

పబ్లిసిటీ మీద ఉన్న పిచ్చి ప్రజలకు సేవ చేయడంలో లేదు : బీజేపీ



ప్రజాపోరులో బీజేపీ నాయకులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 28: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పబ్లిసిటీ మీద ఉన్న పిచ్చి ప్రజలకు సేవ చేయడంలో లేకుండా పోయిందని బీజేపీ రాష్ట్ర మోర్చాల ఇన్‌చార్జి పీ సురేంద్రరెడ్డి ఆరోపించారు. నగరంలోని రంగనాయకుల పేట ప్రాంతంలో మంగళవారం ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శిశు సంరక్షణ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలకు ఇచ్చే కోడిగుడ్లపై కూడా వైసీపీ ముద్ర, జగనన్న బొమ్మ వేయాలని అనడం చూస్తుంటే ముఖ్యమంత్రికి పబ్లిసిటీ పిచ్చి ఎంతలా ముదిరిందో చెప్పనవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి రూ.లక్ష కోట్ల దోపిడీలు, ఆయన మంత్రులు వేల కోట్ల దోపిడీలు, ఎమ్మెల్యేలు వందల కోట్ల దోపిడీలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకుడు మిడతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా సైన్స్ డే!

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 28 : యువజన సంక్షేమ శాఖ, సెట్నల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం డీకే మహిళా కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. భారతీయ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పరిశోధనలను సెట్నల్ సీఈవో వై వెంకటయ్య విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సెట్నల్ మేనేజర్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



బీసీల్లో పెరుగుతున్న ఆశలు.. అంచనాలు

● ప్రధాన పార్టీల టికెట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు



తిరుపతి, ఉమ్మడి చిత్తూరు జిల్లాల పరిధిలో ప్రధాన రాజకీయ పార్టీల టికెట్లపై బీసీల్లో ఆశలు, అంచనాలు పెరుగుతున్నాయి. పలు స్థానాల్లో ఇటు వైసీపీ నుంచీ అటు టీడీపీ నుంచీ అసెంబ్లీ టికెట్ల కోసం బీసీ సామాజికవర్గాలకు చెందిన పలువురు ఆశావహులు రేసులో వున్నారు. హోరాహోరీగా తలపడుతున్న ప్రధాన రాజకీయ పార్టీలు మెజారిటీ ఓటర్లను ఆకట్టుకునేందుకు పోటాపోటీగా బీసీలకు అవకాశం కల్పించేందుకు యత్నిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఈ పార్టీలు అనుసరిస్తున్న ధోరణిని గమనిస్తున్న ఆశావహులు తాజా పరిణామాలు తమకు మేలు చేస్తాయని భావిస్తున్నారు. దీంతో పలువురు టికెట్ రేసులో గట్టిగా నిలిచి తమ అదృష్టాలను పరీక్షించుకుంటున్నారు. తిరుపతి, ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లోని మొత్తం 17 స్థానాలకు గానూ తంబళ్ళపల్లి, పలమనేరు, కుప్పం, చంద్రగిరి, తిరుపతి, వెంకటగిరి నియోజకవర్గాల్లో టికెట్ల కోసం బీసీల నుంచీ డిమాండ్ వుండగా టీడీపీ తొలి అభ్యర్థుల జాబితాలో తంబళ్ళపల్లి టికెట్ ఇతరులకు కేటాయించడంతో అక్కడ అవకాశం లేకుండా పోయింది. మిగిలిన చోట్ల ఎందరు టికెట్ సాధిస్తారో, టికెట్ సాధించిన వారిలో ఎందరు గెలుపు సాధిస్తారో తెలియదు గానీ ఆయా నియోజకవర్గాల నుంచీ ఆయా పార్టీల అధిష్ఠానాలకు బీసీ సామాజికవర్గాల తరపున తమ గళాన్ని మాత్రం బలంగా విన్పించడంలో సఫలమవుతున్నారు.

తిరుపతి,
ఆంధ్రజ్యోతి

కుప్పంలో భరత్ పోటీ ఖాయమే!

కుప్పం నియోజకవర్గంలో వైసీపీ తరపున ఎమ్మెల్సీ భరత్ పోటీ చేయడం ఖాయమనే చెప్పాలి. ఆయనకు టికెట్ ప్రకటన లాంఛనప్రాయమే. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో వన్యకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన ప్రజలున్నారు. అదే వర్గానికి చెందిన భరత్ తండ్రి చంద్రమౌళికి వైసీపీ 2014, 2019 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు టికెట్ కేటాయించింది. గత ఎన్నికల తర్వాత అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుమారుడు భరత్‌ను నియోజకవర్గ ఇంఛార్జిగా ప్రకటించి స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది వైసీపీ. జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతున్నారాయన. వన్యకుల క్షత్రియులు అధికంగా వున్నందున ఆ వర్గాలతో పాటు ఇతర బీసీల ఓట్ల కోసమే వైసీపీ భరత్‌కు టికెట్ ఇవ్వనుంది. అయితే టీడీపీకి, వ్యక్తిగతంగా చంద్రబాబుకు కంచుకోట వంటి కుప్పంలో ఆయన ముందు ఏ సమీకరణలూ పనిచేసే పరిస్థితి లేదనే చెప్పాలి.

తిరుపతి రేసులో నరసింహ యాదవ్

తిరుపతిలో అధికంగా వున్న బీసీ కులాలు సాంప్రదాయకంగా టీడీపీ వెన్నంటి వున్నప్పటికీ పార్టీ ఆవిర్భావం నుంచీ ఇప్పటి వరకూ బీసీలకు ఇక్కడ అవకాశం దక్కలేదు. ఇదే నినాదంతో తుడా మాజీ ఛైర్మన్, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహయాదవ్ ఈసారైనా బీసీ కోటా కింద తనకు టికెట్ ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. నగరంలోని అన్ని బీసీ కులాలకు చెందిన టీడీపీ మద్దతుదారులు ఇటీవల ఒకటి రెండు పర్యాయాలు ఆత్మీయ సమావేశాలు కూడా నిర్వహించి పార్టీ టికెట్ డిమాండ్ చేశారు. అయితే వీరి డిమాండ్ పార్టీ అధిష్ఠానానికి చేరాల్సినంత బలంగా చేరడం లేదు. దీంతో బీసీల టికెట్ డిమాండ్ తిరుపతి వరకే పరిమితమవుతోంది తప్ప అధిష్ఠానానికి చేరడం లేదు.

పలమనేరు టికెట్ కోసం ఇద్దరి పోటీ

పలమనేరు నియోజకవర్గం తొలుత ఎస్సీ రిజర్వుడు సెగ్మెంట్. పునర్విభజనతో 2009 నుంచీ జనరల్ స్థానంగా మారింది. తొలి ఎన్నికల్లో టీడీపీ తరపున, 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున అమరనాథరెడ్డి గెలిచారు. అయితే తగిన గుర్తింపు లేని కారణంగా వైసీపీని వీడి టీడీపీలో చేరి మంత్రి కూడా అయ్యారు. 2019లో టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు.ఆ ఎన్నికల్లో వైసీపీ బీసీ సామాజికవర్గంలో వక్కలిగ కులానికి చెందిన వెంకటే గౌడకు టికెట్ ఇవ్వగా ఆయన సంచలన విజయం సాధించారు. రానున్న ఎన్నికల్లో కూడా తనకే టికెట్ దక్కుతుందని ఆయన ధీమాగా వున్నప్పటికీ పోటీ మాత్రం తప్పడం లేదు. వక్కలిగ కులానికే చెందిన జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు కూడా టికెట్ రేసులో వున్నారు. వైసీపీలో ఇద్దరూ బీసీలే టికెట్ కోసం పోటీ పడుతున్నారు. అవకాశం ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సి వుంది. గత ఎన్నికల్లో వైసీపీ మీద సానుభూతి పవనాలు వీచడంతో సులువుగా గెలిచినప్పటికీ రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి అమరనాథ రెడ్డిని ఢీకొనడం ఈ ఇద్దరిలో ఎవరికైనా అంత సులువైతే కాదు.



పుంగనూరులో రామచంద్ర యాదవ్ ఒంటరిపోరు

పుంగనూరు నియోజకవర్గంలో వైసీపీ తరపున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోటీ చేయడం ఖాయం. అలాగే టీడీపీ టికెట్ చల్లా రామచంద్రారెడ్డికీ ఖాయమైంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప టీడీపీ అభ్యర్థి మారే అవకాశం లేదు. ఇక గత ఎన్నికల్లో జనసేన నుంచీ పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించి జనం దృష్టిని ఆకర్షించిన రామచంద్ర యాదవ్ వ్యక్తిగతంగానే మంత్రి పెద్దిరెడ్డిపై పోరాడి జనంలో క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే ఆయన జనసేన లేదా టీడీపీ అదీ కాకుంటే కనీసం బీజేపీలో చేరివున్నా ఉమ్మడి అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో బలంగా ప్రభావం చూపేవారు. అలా కాకుండా సొంతంగా రాజకీయ పార్టీ పెట్టడంతో ఆయన ప్రభావం తగ్గిందనే చెప్పాలి. రానున్న ఎన్నికల్లో అసలు ఆయన పుంగనూరు నుంచీ పోటీ చేస్తారో లేదో కూడా తెలియడం లేదు. అయితే ఇంత కాలం మంత్రి పెద్దిరెడ్డిపై పోరాడిన కారణంగా వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీ చేస్తారని పుంగనూరు నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా వున్న బీసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వారి అంచనాలు ఏమవుతాయో వేచి చూడాల్సివుంది.

చంద్రగిరిలో బడి సుధా యాదవ్

చంద్రగిరికి సంబంధించి బీసీ నేత బడి సుధా యాదవ్ టీడీపీ టికెట్ ఆశిస్తున్నారు. తొలుత కాంగ్రెస్‌లో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అనుచరుడిగా వున్న ఇతడు 2014లో ఆమె వెంట టీడీపీలో చేరారు. అరుణకుమారి రాజకీయాల నుంచీ తప్పుకోవడంతో చంద్రగిరి పగ్గాలు పులివర్తి నానీ చేతికి వచ్చాయి. స్వతంత్ర వ్యక్తిత్వం కలిగిన కారణంగా పులివర్తి నానీతో ఇమడలేక 2019 ఎన్నికల తర్వాత వైసీపీలో చేరారు. పంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డితో వ్యతిరేకించి తిరుగుబాటు అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచుగా గెలిచారు. అప్పటి నుంచీ వైసీపీకి దూరంగా వున్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ టికెట్ కోసం గల్లా అరుణకుమారి కుటుంబం ద్వారా యత్నించారు. అయితే అప్పటికే పులివర్తి నానీ నియోజకవర్గంలో పాతుకుపోయి వుండడం, ఆయనను గెలిపించాలని సాక్షాత్తూ టీడీపీ యువనేత నారా లోకేశ్ చంద్రగిరి ప్రజలకు బహిరంగంగా పిలుపునిచ్చిన నేపథ్యంలో అక్కడ టికెట్ నానీకి తప్ప ఇతరులకు ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. దీంతో జనసేన తరపున చంద్రగిరి లేదా తిరుపతి నుంచీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కోసం యత్నిస్తున్నట్టు సమాచారం. అవకాశాల సంగతెలా వున్నా చంద్రగిరి నియోజకవర్గంలో బీసీ స్వరం వినిపించిన తొలి నాయకుడిగా సుధా యాదవ్ గుర్తింపు దక్కించుకున్నారు.

వెంకటగిరి టికెట్ కోసం మస్తాన్ యత్నాలు

వెంకటగిరి నియోజకవర్గంలో ఇంఛార్జిగా కమ్మ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వున్నారు. రామకృష్ణతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి కూడా వెంకటగిరి టీడీపీ టికెట్ రేసులో వున్నారు. వీరి సంగతి పక్కన పెడితే ఈ నియోజకవర్గం నుంచీ ఈ పర్యాయం బీసీ వర్గాల నుంచీ మస్తాన్ యాదవ్ రేసులో నిలిచారు. పలువురు ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఈయన వారి ద్వారా టీడీపీ అధినేత చంద్రబాబుపై ఒత్తిడి తెప్పిస్తున్నట్టు సమాచారం. అవకాశమిస్తే ఎన్నికల్లో ఎంత ఖర్చయినా భరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడంతో పాటు తనకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేందుకు పలువురు ప్రముఖులు సిద్ధంగా వున్నారని అధినేతకు నివేదించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాదు కేంద్రంగా ఆయన టికెట్ కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇద్దరు బలమైన ఆశావహుల నడుమ మస్తాన్ యాదవ్ చేస్తున్న ప్రయత్నం ఎంతవరకూ సఫలీకృతమవుతుందో తెలియదు కానీ నియోజకవర్గం నుంచీ టికెట్ కోసం బీసీ గళాన్ని మాత్రం ఆయన గట్టిగానే వినిపిస్తున్నారు.

తంబళ్ళపల్లిలో శంకర్ స్వయంకృతాపరాధం

2014లో టీడీపీ ఇచ్చిన అవకాశంతో గుళ్ళోళ్ళ శంకర్ యాదవ్ తంబళ్ళపల్లె నియోజకవర్గ తొలి బీసీ ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారు. 2019 ఎన్నికల్లో కూడా టీడీపీ అవకాశమిచ్చినా ఓడిపోయారు. రానున్న ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు గట్టిగా యత్నించారు. బీసీ కోటాలో ఆయనకు తప్పనిసరిగా మూడవ పర్యాయం కూడా అవకాశం దక్కుతుందని బీసీ వర్గాలు ఆశపెట్టుకున్నాయి. అయితే ఈసారి టికెట్ రెడ్డి సామాజికవర్గానికి చెందిన జయచంద్రారెడ్డికి కేటాయించారు. దీనికి శంకర్ యాదవే కారణమని, చేజేతులారా ఈ పరిస్థితిని కొని తెచ్చుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నివాసం, వ్యాపారాలు బెంగళూరులో వుండడంతో అడపాదడపా మాత్రమే శంకర్ నియోజకవర్గానికి రాకపోకలు సాగిస్తూ వచ్చారు. దీనిపై శ్రేణుల్లో అసంతృప్తిని పసిగట్టిన అధిష్ఠానం పలుమార్లు ఆయన్ను తీరు మార్చుకోవాలని, ఎక్కువ సమయం జనం మధ్యే గడపాలని హెచ్చరించింది. ఆరు నెలలు గడువు కూడా ఇచ్చింది. అయినా ఆయన తీరు మారలేదని, అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో అధిష్ఠానం ప్రత్యామ్నాయం వైపు ఆలోచించి నిర్ణయం తీసుకుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో రెండు సార్లు అవకాశమిచ్చిన టీడీపీ అధిష్ఠానం బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిందని, అయితే దాన్ని నిలుపుకోకుండా శంకర్ నియోజకవర్గానికి దూరమైనందువల్లే బీసీలకు అవకాశం లేకుండా పోయిందని బీసీ వర్గాలు ఆయనపై గుర్రుగా వున్నట్టు సమాచారం.

చంద్రగిరి రాజకీయాలపై ప్రభావం!



● ఒంగోలు ఎంపీ వైసీపీ సమన్వయకర్తగా చెవిరెడ్డి

● సొంత నియోజకవర్గంపై తాజా నియామక ప్రభావమెంత!

తిరుపతి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి నియమితులయ్యారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచీ అధికార పార్టీ తరపున ఎంపీగా పోటీచేయడం దాదాపు ఖరారైనట్టయింది. ఈ నియామకం చంద్రగిరి నియోజకవర్గ రాజకీయాలపై ప్రభావం చూపనుంది. భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నుంచీ రాజకీయంగా ఒంగోలుకు వలస వెళ్ళాల్సి రావడం అధికార పార్టీ శ్రేణులకు నిస్పృహ కలిగిస్తుండగా ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ శ్రేణుల్లో మరింత ధీమా పెంచుతోంది. చంద్రగిరి రాజకీయాల్లో చెవిరెడ్డి తనదైన ముద్ర వేశారు.పదేళ్ళుగా ఆయన వైసీపీ శ్రేణులను సర్వం తానై నడిపించారు. పెళ్ళిళ్ళు, చావులు, అనారోగ్యాలు.. ఇలా సందర్భం ఏదైనా స్వయంగా ఆయా ఇళ్ళకు వెళ్ళి సంబంధిత కుటుంబీకులను కలుస్తూ వ్యక్తిగత పరిచయాలు, సాన్నిహిత్యం పెంచుకునే ప్రయత్నం చేశారు. ఇక ఉత్సవాలు, జాతర్లకు ఎంత మారుమూల కుగ్రామానికైనా, ఆలయానికైనా తనే వెళ్ళి పాల్గొనేవారు. ఆయా వేడుకల నిర్వహణకు ఆర్థికంగానూ సాయం అందించేవారు. ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణతో యువతను ఆకట్టుకునేందుకు యత్నించారు. పండుగలకు, పబ్బాలకు కానుకల పంపిణీ, వినాయక చవితికి విగ్రహాల పంపిణీ...ఇలా తాయిలాలకూ పేరు మోశారు. కుటుంబ సభ్యులు ముగ్గురూ ఎంతగా చంద్రగిరి రాజకీయాల్లో మమేకమైనా నియోజకవర్గంలో మొత్తం వైసీపీ రాజకీయమంతా భాస్కర రెడ్డి కేంద్రంగానే నడుస్తోంది. ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డిని చంద్రగిరి వైసీపీ ఇంఛార్జిగా, రానున్న ఎన్నికలకు అభ్యర్థిగా ప్రకటించినా, తుడా ఛైర్మన్‌గా నియమించినా కూడా నేటికీ భాస్కరరెడ్డి ఛత్రఛాయలోనే మోహిత్ సైతం నడుస్తున్న పరిస్థితి. ఆయనకున్న విస్తృత పరిచయాలు, రాజకీయ వ్యూహాలూ నిస్సందేహంగా కుటుంబీకులకు లేవు. భాస్కరరెడ్డి ప్రత్యక్షంగా లేకుండా చంద్రగిరి ఎన్నికల సమరానికి వైసీపీగానీ, ఆయన తనయుడు మోహిత్‌గానీ పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. భాస్కరరెడ్డి ఒంగోలులో పోటీ చేస్తే వనరులు, సొంత మనుషులు ఏదో ఒక స్థాయిలో చంద్రగిరి నుంచీ ఒంగోలుకు తరలక తప్పదు. అది చంద్రగిరిలో మోహిత్‌కు కష్టం, నష్టం కలిగించే అవకాశం వుంటుంది. భాస్కరరెడ్డి రాజకీయ వ్యూహాలు, కార్యాచరణ గురించి స్పష్టంగా తెలిసిన టీడీపీ శ్రేణులు, నేతలు తాజా పరిణామంతో ఊరట పొందుతున్నారని చెప్పాలి. వైసీపీ పట్ల, ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వుందని, టీడీపీకి సానుకూల పవనాలు వీస్తున్నాయని, చంద్రగిరిలో టీడీపీ గెలుపు ఖాయమని ఇప్పటికే బలంగా విశ్వసిస్తున్న స్థానిక టీడీపీ శ్రేణులకు వైసీపీ తాజా నియామకం మరింత ధీమాను పెంచింది. అధినేత జగన్‌కు అందుబాటులో వుండేందుకు భాస్కరరెడ్డి చంద్రగిరి బరి నుంచీ తప్పుకుని తాడేపల్లి చేరుకున్నప్పుడే టీడీపీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. తాజా నియామకంతో భాస్కరరెడ్డి ఎన్నికల్లో చంద్రగిరిలో ప్రత్యక్షంగా వుండలేని పరిస్థితి నెలకొంది. దానివల్ల పోల్ మేనేజ్‌మెంట్‌లో చంద్రగిరి వైసీపీ మునుపటి స్థాయిలో పనిచేసే పరిస్థితి లేదని టీడీపీ శ్రేణుల భావన. వైసీపీలో ఆ లోటు తమకు లాభిస్తుందనే అంచనాతో టీడీపీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికీ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చెవిరెడ్డి భాస్కర రెడ్డికి తాజా నియామకం రాజకీయంగా పదోన్నతి అని చెప్పాలి. అయితే అది అక్కడ ఎంపీగా గెలిస్తే. ఆయన రాజకీయ పదోన్నతి సంగతి ఎలా వున్నా సొంత నియోజకవర్గంలో కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోణంలో చూస్తే మాత్రం తాజా నియామకం ఆయన కుటుంబానికి ఎంతోకొంత కష్టాన్ని, నష్టాన్ని కలిగిస్తుందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల నుంచీ వినిపిస్తోంది.

ఎన్నికల తాయిలాలు

ముక్కంటి ఆలయ ట్రస్ట్ బోర్డు తాజా నిర్ణయాలు

గడువు ముగింపునకు ఒకరోజు ముందు సమావేశం

ఉద్యోగులకు ఇంటి స్థలాలు..ఇంజనీరింగు పనులకు పెద్దఎత్తున నిధులు



ముక్కంటి ఆలయ ట్రస్ట్ బోర్డు సమావేశం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 28 : గడువు ముగుస్తున్న తరుణంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి పలు కీలక అంశాలకు ఏకపక్షంగా ఆమోదం తెలిపేసింది.నిజానికి నేటితో మండలి రెండేళ్ల కాలపరిమితి ముగియనుంది. పొడిగింపు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు కానీ రాదేమోనన్న అనుమానంతో బుధవారం సమావేశం పెట్టుకున్నారు. ఆలయ నిధులు పెద్దఎత్తున ఖర్చుపెట్టేందుకు పలు తీర్మానాలను ఆమోదించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దేవస్థాన ఉద్యోగులకు స్థానికంగా ఇంటి స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు.పరిపాలనా భవనంలో పని చేసే 10మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు,ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఆరుగురిని కాంట్రాక్టు విధానంలో నియమించే ప్రతిపాదనలను దేవదాయశాఖకు ఫైల్ పంపించేలా నిర్ణయించారు. మొత్తం 33 అంశాలను అజెండాలో చేర్చి ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు.అయితే దేవస్థానం నిధులు ఏయే పనులకు ఎంత కేటాయించారో మాత్రం బయటకు పొక్కనీయలేదు. అజెండాలోని 33 అంశాల్లో ఎక్కువ భాగం ఇంజనీరింగ్ విభాగంలో పనులకు సంబంధించే వుండడం కొసమెరుపు.

అజెండాలో ఇంకా ఏమున్నాయంటే...

ముక్కంటి ఆలయ ప్రాంగణంలో అసలే ఇరుగ్గా ఉన్న సుపథ మండపం, వసంత మండపం వద్ద గోమాతలకు పూజలు చేసే సప్తగోకులం ఏర్పాటుకు, ఈటీసీ సెంటర్ వద్ద కాశీ విశ్వనాథ స్వామి ఆలయం పక్కన ఖాళీ స్థలంలో కల్యాణ మండపం ఏర్పాటుకు, రూ.50 దర్శనం, ఉచిత క్యూలైన్లలో టీవీల కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నారు. కుమార స్వామి తిప్ప వద్ద వినాయక ఆలయంతో పాటు మండప నిర్మాణం, దుర్గమ్మ కొండ కింద మెట్ల నుంచి విద్యుత్ లైన్, లైట్ల ఏర్పాటుకు, భరద్వాజ తీర్థంలోని బిల్వవనం విస్తరణకు పనులు చేపట్టాలని నిర్ణయించారు. స్వర్ణముఖి నదిపై రెండు వంతెనలకున్న విద్యుత్ స్తంభాలకు లైటింగ్ బోర్డులు ఏర్పాటు చేయడం, ముత్యాలమ్మ గుడి పక్కన వెలగాలమ్మకు కొత్తగా ఆలయం, విగ్రహం ఏర్పాటు, దేవస్థానంలో హోమాలకు పంచలోహాలను కొనుగోలు చేయడం, గోపురం సంస్థ ద్వారా 108 హోమ ద్రవ్యాలను కొనుగోలు చేయడం, రాఘవేంద్ర స్వామి మఠం నుంచి ప్రస్తుతం ఉన్న స్నానఘట్టాల వరకు కొత్తగా మెట్లను నిర్మించడం, అగస్త్యేశ్వరాలయంలో మరుగుదొడ్లు, రథోత్సవం, గిరిప్రదక్షణ మార్గంలో సోలార్ లైటింగ్, ఏడుగంగమ్మల, ముత్యాలమ్మ ఆలయానికి ఆర్చి నిర్మాణం,రాజగోపురం వల్ల ఇళ్లు కోల్పోయిన వారికి కుమారస్వామి తిప్ప, గంగమ్మ గుడి, బూడిదమిట్ట ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించడం, టైలర్స్ కాలనీ వద్ద వినాయక స్వామి ఆలయ నిర్మాణం తదితర ఇంజనీరింగు పనులకు ఆమోదం తెలిపారు.

లంచమడిగిన పోలీసు సస్పెన్షన్

భాకరాపేట, ఫిబ్రవరి 28 : భాకరాపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వెంకటరమణ అలియాస్ వెంకీపై అవినీతి ఆరోపణలు రావడంతో ఎస్పీ మలిక గర్గ్ సస్పెండ్ చేశారు. రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లుకు చెందిన సురేష్‌కు, చిన్నగొట్టిగల్లు మండలం చెరువు ముందరపల్లెకు చెందిన శిల్పకు 8ఏళ్ల క్రితం వివాహం జరిగింది.ఇద్దరూ బెంగళూరులో ఉద్యోగం చేసేవారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు.కొవిడ్ సమయంలో పెద్దగొట్టిగల్లుకు వచ్చేశారు.నాలుగు నెలల క్రితం భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో శిల్ప పుట్టింటికి చేరింది.సంక్రాంతి సమయంలో సురేష్ తల్లి కోడలి వద్దకు వచ్చి మనవడిని ఇంటికి పంపమని అడిగింది.ఈ విషయమై అత్తాకోడళ్ళ మధ్య వాగ్వాదం జరగడంతో సురేష్ తన తల్లితో కలిసి భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేయమని ఆదేశించినా కానిస్టేబుల్ వెంకటరమణ ఆలస్యం చేశాడు. సురేష్‌కు అనుకూలంగా కేసు నమోదు చేస్తానని చెప్పి డబ్బు తీసుకున్నాడు. మరి కొంత డబ్బులివ్వాలని ఫోన్లో అడగ్గా సురేష్ వాయిస్ రికార్డు చేసి ఎస్పీకి పంపించి ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్పీ విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడినట్లు తేలడంతో కానిస్టేబుల్ వెంకటరమణను సస్పెండ్ చేశారు.పదేళ్లుగా ఎర్రావారిపాలెం, భాకరాపేట స్టేషన్లలోనే వెంకటరమణ పనిచేస్తుండడం గమనార్హం.



→ కానిస్టేబుల్ వెంకటరమణ

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

దుష్ట పాలనను పారదోలండి: నెలవల

ఓజిలి, ఫిబ్రవరి 28: రాష్ట్రాభివృద్ధిని మరచి, దుష్ట పాలన సాగిస్తున్న వైసీపీని పారదోలాలని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఓజిలిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనరు గుజ్జలపూడి విజయకుమార్ నాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే అభ్యర్థిని డాక్టర్ నెలవల విజయశ్రీ పరిచయ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన టీడీపీ సీనియర్ నేత కంకణాల రామ్మోహన రావుకు సంతాపం ప్రకటించారు. అనంతరం నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంక్షేమం మాటున దోచుకున్న డబ్బుతో అక్రమాలకు పాల్పడి మరోమారు గద్దెనెక్కేందుకు జగన్ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టించి పని చేయాలన్నారు. నారా లోకేశ్ చరవతో పార్టీలో యవతకు ప్రాధాన్యం ఇస్తున్నారని, ఈ క్రమంలోనే భాగంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీకి అవకాశం ఇచ్చారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి టీడీపీని గెలిపించి నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దామని అన్నారు. ఈ సందర్భంగా ఆరిమేనిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గుంటమడుగు రవీంద్రరాజు, గుంటమడుగు సోమశేఖర్‌రాజు, కొండూరు మల్లికార్జున్‌రాజు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్, నియోజకవర్గ తెలుగు మహిళాఉపాధ్యక్షురాలు సుజాతమ్మ, తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్కే ఖలీల్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, యువ నేత కంకణాల సత్యవర్రప్రసాద్‌రావు, మండల బీసీసెల్ అధ్యక్షుడు వంకాయల వెంకటేశ్వర్లుతో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నెలవల సుబ్రహ్మణ్యం

వైసీపీని వీడిన మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ


రఫీని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

నాయుడుపేట/నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 28: సూళ్లూరుపేట నియోజకవర్గంలో అధికార పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. మైనార్టీ నేత, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ వైసీపీని వీడారు. పార్టీ సభ్యత్వానికి, పట్టణాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. వైసీపీ ఆవిర్భావం నుంచి నాయుడుపేటలో పార్టీ పటిష్టతకు రఫీ ఎంతో కృషి చేశారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటినా... రఫీ కృషితో 5 వార్డుల్లో వైసీపీ గెలిచింది. అయితే రఫీకి 2019 నుంచి పార్టీలో అవమానాలు మొదలయ్యాయి. పలుమార్లు సీఎం జగన్, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో పార్టీని వీడుతున్నట్లుగా బుధవారం ప్రకటించారు. ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రఫీ నివాసానికి చేరుకొని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి సైతం ఫోన్‌చేసి మాట్లాడారు. ఇప్పటి వరకు తాను ఎదుర్కొన్న అవమానాలు చాలని, ఇక తనను వదిలేయాలంటూ రఫీ తేల్చిచెప్పారు. కాగా, నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టీడీపీ నేతలు రఫీ స్వగృహానికి చేరుకొని అయనతో చర్చించారు. నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ను కలసి పార్టీలో చేరేందుకు రఫీ సుముఖత వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను టీడీపీ నేతలు సన్మానించారు. కార్యక్రమంలో శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఉగ్గుమూడి భాస్కర్‌రెడ్డి, దార్ల రాజేంద్ర, మైలారి రాజశేఖర్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 28: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ బీజేపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త ఎస్ఎస్ఆర్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక 8వ సచివాలయంలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' నిర్వహించారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు రమణయ్య, డక్కిలి మండల అధ్యక్షుడు బాలకృష్ణయ్య, లక్ష్మి, రత్నయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమం: ఎమ్మెల్సీ

గూడూరు, ఫిబ్రవరి 28: వైసీపీ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ ఫలాలను అందాయని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో బూత్ కన్వీనర్ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవసేనమ్మ ఎంపీపీ గురవయ్య, రమేష్, బొమిడి శ్రీనివాసులు, రాజారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన సర్పంచు, ఎంపీటీసీ

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 28: మండలంలోని అన్నమేడు గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచు జ్యోతి, ఎంపీటీసీ అల్లెమ్మ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు వారికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే విజయశ్రీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ విఫల ముఖ్యమంత్రి: చింతా



వెంకటగిరిలో చింతా మోహన్ ప్రచారం

వెంకటగిరి, ఫిబ్రవరి 28: జగన్ విఫల ముఖ్యమంత్రిగా మిగిలిపోతారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. బుధవారం వెంకటగిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద అయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలన గురించి షర్మిల చేస్తున్న విమర్శలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని, అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే గాల్లో కొట్టుకుపోతారని అన్నారు. కార్యక్రమంలో తేజోవతి, చందనమూడి శివ, పంటా శ్రీనివాసులు రెడ్డి, పూల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: పట్టణంలో చింతా మోహన్ ర్యాలీ నిర్వహించారు. అన్నారు. పూల చంద్రశేఖర్, బ్రహ్మయ్య, భాస్కర్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద చింతా మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ అభయ హస్తం పథకం కింద పేద కుటుంబాలకు ప్రతి నెలా రూ.5 వేలు అందజేస్తామని కేంద్ర మాజీ మంత్రి హామీ ఇచ్చారు. బీజేపీ పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. కార్యక్రమంలో చందనమూడి శివ, రాజేంద్ర, వెంకటకృష్ణయ్య, నాగూరయ్య, ఈశ్వరయ్య, తేజోవతి, రఢియా పాల్గొన్నారు.

డీసీసీబీ బ్రాంచ్ ప్రారంభం

నాయుడుపేట, ఫిబ్రవరి 28: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో డీసీసీబీ బ్రాంచ్‌ను ఆ సంస్థ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, కామిరెడ్డి రాజారెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, రత్నశ్రీ, కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

108లో ప్రసవం

తడ, ఫిబ్రవరి 28: ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్తున్న గర్భిణికి 108 సిబ్బంది ప్రసవం చేశారు. మండల పరిధిలోని గొల్లలమలుగు గ్రామానికి చెందిన కల్పనకు బుధవారం పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువకావడంతో 108 సిబ్బంది ప్రసవం చేశారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి


చిల్లకూరు మండల చింతవరం పాఠశాలలో
రాకెట్ ప్రయోగం నమూనాతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

గూడూరు, ఫిబ్రవరి 28: విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్‌పట్ల ఆసక్తి పెంచుకుని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవిచంద్ర అన్నారు. బుధవారం స్థానిక సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు దేశాభివృద్ధికి ఉపయోగపడే సైన్స్ ప్రయోగాలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, పవన్, మల్లికార్జున్, హరికృష్ణ, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: మన్నారు పోలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్సు దినోత్సవం నిర్వహించారు. షార్ విశ్రాంత శాస్త్రవేత్త జయచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అంతరిక్ష రంగం, సవాళ్ల గురించి విద్యార్థులకు వివరించారు. ఎంఈవోలు శీనయ్య, శ్రీనివాసులు, హెచ్‌ఎం రాజశేఖర్ రెడ్డి, జేవీవీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెంకటగిరి: పట్టణంలోని విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో సైన్సు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు నాగరాజు, నరేంద్ర, మంజునాథరెడ్డి, వెంకటసుబ్బయ్య, రెడ్డిరాణి, శ్రీనివాసులు, లక్ష్మీచైతన్య, నిరుపమ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్: విద్యార్థులు పోటీతత్వం అలవచ్చుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసీ జ్యోతి అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల, ఏపీఆర్ఎస్ పాఠశాల, భాష్యం స్కూల్‌ల్లో సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

కోట: చిట్టేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఆప్కాట్‌కు ఎంపికైన 9మంది విద్యార్థులకు ఎంఈవో శైలజ, హెచ్‌ఎం నిర్మలాదేవి ప్రసంశాపత్రాలు, షీల్డ్‌లు అందజేశారు.

పెళ్లకూరు: మండలంలోని పాలచ్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. రాకెట్ ప్రయోగం, ఊపిరితిత్తుల పనితీరు తదితర ప్రయోగాలు ప్రదర్శించారు. విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ముత్తుస్వామి, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, రవి, భాస్కర్, శివప్రసాద్, ఛాయదేవి, సురేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: పట్టణంలోని నారాయణ, శ్రీచైతన్య పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. క్లస్టర్ ప్రిన్సిపాల్ రియాజ్, డీన్ శ్రీకాంత్, ఏవో గౌస్‌బాషా, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, శ్రీచైతన్య ప్రిన్సిపాల్ అంబటి రవీంద్ర, డీన్ శ్రీనివాసులు, చిరంజీవి పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్‌లో స్టూడెంట్ కన్వెక్షన్స్ వేడుకలు

కోట, ఫిబ్రవరి 28: మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ కన్వెక్షన్స్ వేడుకలు జరిగాయి. మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ ప్రతినిధి విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆయా రంగాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు ఇలాంటి స్టూడెంట్స్ కన్వెక్షన్లు ఉపయోగపడుతాయన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఆయా విభాగాధిపతులు పాల్గొన్నారు.





బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలి


పోస్టుకార్డుల సంతకాల సేకరణలో ఐక్యవేదిక సభ్యులు

గూడూరు, ఫిబ్రవరి 28: ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహించాలని భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు అన్నారు. బుధవారం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లో పోస్టు కార్డులపై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే అవకాశాలు ఉన్నాయన్న ఆరోపణల నేథప్యంలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో ఈవీంఎలను రద్దు చేశారని, కేవలం పది దేశాలు మాత్రమే ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్, అబ్దుల్‌రహీం, రఫీ, జమాలుల్లా, శశికుమార్, కాలేషా, సీవీఆర్‌కుమార్, చంద్రయ్య, శివకుమార్, మణి, సురేష్, బీవీ రమణయ్య, రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ కన్వీనర్లే కీలకం

కోట, ఫిబ్రవరి 28: ఎన్నికల్లో బూత్ కమిటీ కన్వీనర్లే కీలకమని గూడూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేరిగ మురళీధర్ అన్నారు. కోటలోని రెడ్డి కల్యాణ మండపంలో బుధవారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాల బూత్ కమిటీ కన్వీనర్లు, వైసీపీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర్లోనే ఉన్నందున బూత్ కమిటీ కన్వీనర్లు వైసీపీ గెలుపు కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాకాడు సహకార సంఘ చైర్మన్ కొడవలూరు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటా వినిపించాలన్నారు. సమావేశంలో పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, అజిత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగని మట్టి అక్రమ రవాణా

పెళ్లకూరు, ఫిబ్రవరి 28: మండలంలోని బంగారంపేట చుట్టు పక్కల చెరువులు, ప్రభుత్వ భూముల్లో వైసీపీ నాయకులు మట్టి తవ్వకాలు జరిపి అక్రమ రవాణా చేస్తున్నారు. గత కొన్నిరోజులుగా బంగారంపేట చెరువు నుంచి నాలుగు పొక్లెయిన్‌లతో మట్టిని తవ్వి పదుల సంఖ్యలో టిప్పర్లులో వేరే ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని స్థానిక సర్పంచు దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి చెప్పారు. అక్రమ తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పాఠశాలలో బోరు డ్రిల్లింగ్

గూడూరు, ఫిబ్రవరి 28: మండలంలోని చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థిని, తిరుపతి పార్లమెంటు తెలుగు టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి బోరు డ్రిల్లింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినిల దాహార్తిని తీర్చేందుకు రూ.30వేలు వెచ్చించి బోరు డ్రిల్లింగ్ చేసినట్లు చెప్పారు.

సిటీ యూనియన్ బ్యాంక్

CUB 8-202, హాస్పిటల్ రోడ్, సంగం థియేటర్ ఎదురుగా, పిట్టపాలెం, గూడూరు - 524101. నెల్లూరు జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుల తమ బంగారు ఆభరణములు హామీపై తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిష్టర్డు డిమాండ్ నోటీసు, రిజిష్టర్డు కాషన్ అండ్ డిఫాల్ట్ నోటీసు మరియు (రిజిష్టరు వేలం నోటీసుల ద్వారా తెలియపరచిన దర్మిలా సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు వస్తువులు అవి ఉన్నవి ఉన్నట్లుగా ప్రాతిపదికన, బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది:06-03-2024 మధ్యాహ్నం 1 గంటలకు మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. ఈ నోటీసు ఖాతాదారుడు మరణించిన యెడల వారి వారసులకు ఈ క్రింది ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకుగాని, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. హెచ్చుపాటదారుడు మొత్తం పాటసొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేని యెడల ధరావత్తు కోల్పోవుదురు. వేలము ద్వారా లభించిన డబ్బులను మీ యొక్క ఖాతాలో జమపరచడం జరుగుతుంది. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏమైనా ఉన్నచో పై బాకీ పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

వ. నెం.	లోన్‌ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	బరువు గ్రాములలో
1.	502112084002717	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	24
2.	502112084015615	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	46.5
3.	502112084015623	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	36
4.	502112084015624	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	28
5.	502112084015625	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	18
6.	502112084015627	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	17.5
7.	502112084015644	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	69.4
8.	502112084023436	మహఫూజ్ అలీ బెల్లపు తండ్రి కరిముల్లా, పెద్ద మశీదు, గూడూరు	21.2
9.	502112084013610	పాలపు శ్రీహరి తండ్రి రమణయ్య మాళవ్యానగర్, గూడూరు	98.9

స్థలం : గూడూరు
తేది : 28-02-2024
బ్రాంచ్ మేనేజర్
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గూడూరు





రిజిస్ట్రేషన్ల నిలిపివేతపై నిరసన


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట బాధితుల నిరసనలు

నాయుడుపేట, ఫిబ్రవరి 28: పట్టణంలోని రెవెన్యూ సర్వే నెంబరు 365లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల నిలిపివేయడం పట్ల ఆ స్థలాల యజమానులు నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబరు 365లో 7.48 ఎకరాల భూమిగా ఉందన్నారు. ఇందులో 69 సెంట్ల విషయంలో వివాదం నెలకొనగా మిగిలిన 6.79 ఎకరాలను ఇళ్ల స్థలాలుగా మార్చి విక్రయించారు. అయితే సర్వే నెంబరు 365లో 69 సెంట్లు చర్చి స్థలం ఉందంటూ ఓ లాయర్ టాచ్‌మెంట్ నోటీసు అఇచ్చారు. దీంతో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు కూడా నిలిపివేశారు. దీంతో బుధవారం బాధితులంతా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. 69 సెంట్ల భూమికి హద్దులున్నా, మొత్తం 6.79 ఎకరాలలోని ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు ఆపివేయడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువెళ్లగా సబ్ రిజిస్ట్రార్ నుంచి నివేదిక తెప్పించి న్యాయం చేస్తామన్నారు.

